


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 06-03-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 172 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని

# ఆదుకోవాల్సిందే..



- విభజనతో ఏపీ చాలా నష్టపోయింది
- ప్రజల కష్టాలను తీర్చాలి
- అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు
- శాసనసభ సమావేశాల ప్రసంగంలో గవర్నర్ నరసింహన్



అమరావతి: విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయసభలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా కష్టాల్లో ఉన్నారని.. రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదేనని పేర్కొన్నారు. నూతన భవనాల్లో రెండోసారి బడ్జెట్ సమావేశాలు నిర్వహించుకోవడం సంతోషదాయకంగా ఉందని గవర్నర్ అన్నారు.

*గవర్నర్ ప్రసంగంలో ఏమన్నారంటే...*

విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా చాలా నష్టపోయింది. ప్రధాన ఆర్థిక కేంద్రాన్ని కోల్పోయింది. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలింది. రెవెన్యూ లోటు, తరువాయి 2లో

# వేడెక్కిన హోదా హక్కు

- హోదా సాధనతో హోరెత్తిన ఢిల్లీ
- 21న కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెడతాం
- హోదా ధర్నాలో వెల్లువెత్తిన వైకాపా నేతల నిరసనలు
- ధర్నాను అడ్డుకున్న పోలీసు యంత్రాంగం
- వైకాపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తల అరెస్టు పర్వం





న్యూఢిల్లీ : హోదా సాధన కోసం ఢిల్లీ హోరెత్తింది. ఐదు కోట్ల ఆంధ్రుల న్యాయమైన హక్కు ప్రత్యేక హోదా.. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు హోదా ఇవ్వాల్సిందేనన్న నినాదాలు దేశ రాజధాని ఢిల్లీలో మార్మోగాయి. ప్రత్యేక హోదా సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని సంసద్‌మార్గ్‌లో చేపట్టిన మహాధర్నా ఉధృతంగా కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ ఆవేదనను తరువాయి 7లో



## ఏపీ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది

### బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

అమరావతి: గవర్నర్ తన ప్రసంగంలో ఏపీ అభివృద్ధి గురించి చెప్పారని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

అసెంబ్లీలో అన్ని విషయాలు చర్చిస్తామని తెలిపారు. హోదా విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఏపీకి కేంద్రం చేసిన సాయాన్ని అసెంబ్లీలో వివరిస్తామని విష్ణుకుమార్‌రాజు అన్నారు.



## థర్డ్ ఫ్రంట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం

హైదరాబాద్: దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసం జాతీయ స్థాయిలో రాజకీయ కూటమి ఏర్పాటు చేస్తానని ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన సంఘాలు, సంస్థలు, ప్రముఖులతో వరుస సమావేశాలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. మొదట ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ తదితర విశ్రాంత అఖిల భారత స్థాయి అధికారులతో సమావేశం కావాలని నిర్ణయించారు. జాతీయ స్థాయిలోనూ, వివిధ రాష్ట్రాలలోనూ ఏళ్ల తరబడి ప్రభుత్వంలో పనిచేసిన అనుభవం, అనేక రాజకీయ పరిణామాలను చూసిన అనుభవం ఉన్న అధికారులతో సమావేశం ద్వారా దేశానికి అవసరమైన తరువాయి 2లో

# సిగ్గుపడేలా ప్రవర్తించొద్దు


### సభ్యుల తీరుపై రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు ఆగ్రహం



దిల్లీ: పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న తీరుపై రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభా కార్యకలాపాలకు సభ్యులు అడ్డుపడటం సరికాదని సూచించారు. పార్లమెంటు బడ్జెట్ మలి విడత సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ పలువురు ఎంపీ రాజ్యసభలో ఆందోళన చేపట్టారు. దీంతో ఛైర్మన్ కాసేపు సభను వాయిదా వేశారు. అనంతరం సభ 11.20 నిమిషాలకు తిరిగి ప్రారంభమైనా సభ్యులు ఆందోళన కొనసాగించారు. దీంతో వెంకయ్యనాయుడు సభ్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం పార్లమెంటులోనే ఉన్నామా? ఇంకెక్కడైనా ఉన్నామా? అని వ్యాఖ్యానించారు. సభలో మన వ్యవహార శైలిని దేశమంతా చూస్తూ ఉంటుందని.. సభ్యులు సంయమనంగా వ్యవహరించాలని సూచించారు. అయితే ఛైర్మన్ తరువాయి 2లో

### అట్టహాసంగా

## ఆస్కార్ పండగ




అతి పెద్ద అంతర్జాతీయ అవార్డుల కార్యక్రమమైన ఆస్కార్ వేడుక అట్టహాసంగా జరిగింది.

లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియే టర్‌లో ఈ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రముఖ అమెరికన్ టెలివిజన్ హోస్ట్ జిమ్మీ కిమ్మెల్ ఈ షోకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ వేడుకలలో శశికపూర్, సినీ నటి శ్రీదేవికి ముందుగా నివాళులు అర్పించారు. వార్త 2లో..

## ఆందోళనల మధ్య ఉభయసభలు వాయిదా



దిల్లీ: ఎన్ని వాయిదాలు పడినా రాజ్యసభలో పరిస్థితి మారడం లేదు. వాయిదా అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు సభ ప్రారంభంకాగా.. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాల్సిందేనంటూ ఏపీ ఎంపీలు సభలో ఆందోళన చేపట్టారు. ఛైరన్మన్ వెల్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. డిప్యూటీ ఛైర్మన్ కురియన్ ఎంతగా వారించినా సభ్యులు తరువాయి 2లో




# మమ్మల్ని కొడతామంటారా!?

### కాట్రగడ్డ బాబు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై అభ్యంతరం .. అంతకన్నా ఎక్కువే చేయగలం: బీజేపీ నేతలు

### టీడీపీ-బీజేపీ నేతల మధ్య ఫ్లెక్సీల వివాదం







విజయవాడ: టీడీపీ, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ఆ రెండు పార్టీల మధ్య ఫ్లెక్సీల వివాదం రాజుకుంది. విజయవాడలో టీడీపీ నేత కాట్రగడ్డ బాబు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై బీజేపీ ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బీజేపీని కించపరిచే చర్యలను టీడీపీ మానుకోవాలని హితవు పలికారు. బీజేపీ నేతలు సోము వీర్రాజు, విష్ణుకుమార్ రాజు, మాధవ్ సోమవారమిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడారు. టీడీపీ నేతలు ఎక్కువ చేస్తే వాళ్ల అవినీతిపై నిలదీయాల్సి వస్తుందని హెచ్చరించారు. చంద్రబాబుకు అమిత్ షా ఫోన్ చేయడాన్ని టీడీపీ నేతలు అనుకూలంగా ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు సహా ఎవరికీ బీజేపీ భయపడదని వ్యాఖ్యలు చేశారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ...టీడీపీ అధికార ప్రతినిధి మమ్మల్ని గుడ్డలు విప్పి కొడతాం అంటున్నారు. వార్తా ఛానల్స్ చర్చా వేదికల్లో టీడీపీ వాళ్లు ఆ తీరుగా మాట్లాడటాన్ని ఏమంటారు?. అమిత్ షా ఫోన్ చేస్తే భయపడి ఫోన్ చేశారు అంటున్నారు. ప్రత్యేక హోదా పొడిగించలేదని బీజేపీ ఎంపీ హరిబాబు చెప్పారు. కేంద్ర పార్టీ కూడా స్పష్టం చేసింది. పవన్ కల్యాణ్ లాంటి కమిటీలు చాలా ఉంటాయి. జేఎఫ్‌సీ నివేదిక చూసి స్పందిస్తాం. నేను వార్డ్ మెంబర్‌గా పోటీ చేయలేదు. నన్ను ఎన్నో మాటలు అంటున్నారు. ఎన్నికల్లో ఓడినా 40ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా. నాకు నోటు లేదు..ఓటు లేదు. నా అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా. నాకు భిక్షగా వేసిన ఎమ్మెల్సీ వల్ల ఒరిగేది ఏమీలేదు. ఎప్పుడైనా వదులుకుంటా. అని స్పష్టం చేశారు.

# తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వెబ్‌సైట్ ప్రారంభం



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు సంస్థ వెబ్‌సైట్‌ను ఆధునీకరించినట్లు సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ హెచ్.వై.దొర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ భవనంలో సంస్థ వెబ్‌సైట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెబ్‌సైట్‌ను ఆధునీకరించడంతో పాటు హెచ్‌టి వినియోగదారులకు ఎంతో సహాయకారిగా ఉండే విధంగా స్మార్ట్‌బిల్లును అందించనున్నామని, అదేవిధంగా సంస్థ సేవలు వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు 'ఈపీడిజిటల్' మొబైల్ అనుకూలతకు మరింత సహకరిస్తుందని తెలిపారు. వెబ్‌సైట్‌ను ఆధునీకరణకు తోడ్పడిన సంస్థ సిబ్బందికి, సలహాదారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సంస్థ వెబ్‌సైట్‌లో ప్రస్తుతం ఉన్న సేవలతో పాటు హెచ్‌టి వినియోగదారులకు, ఎల్‌టి వినియోగదారులకు, సంస్థ ఉద్యోగులకు ప్రత్యేక పోర్టల్స్‌ను ఏర్పాటు చేశారు. హెచ్‌టి వినియోగదారులకు అందించనున్న స్మార్ట్ బిల్లు ద్వారా వినియోగదారుని బిల్లింగ్, చెల్లింపు వివరాలతో కూడిన విశ్లేషణ, రియల్ టైమ్ పవర్ ఔటేజ్ వివరాలు, మొత్తం వినియోగం, కన్జంప్షన్ పేటర్న్, ఓపెన్ యాక్సస్ కన్జంప్షన్, డిటైల్డ్ బిల్ కేలుక్యులేషన్, గత సంవత్సరపు గరిష్ట డిమాండ్, పవర్ ఫ్యాక్టర్ మొదలగు వివరాలు అందించబడతాయి. సంస్థ నందు నమోదు చేయబడిన హెచ్‌టి వినియోగదారుని మొబైల్ నెంబర్‌నకు యూజర్ నేమ్, పాస్‌వర్డ్ యస్‌ఎమ్‌యస్ రూపంలో పంపించబడతాయి. అదేవిధంగా ఎల్‌టి వినియోగదారుని పోర్టల్‌లో బిల్లింగ్, చెల్లింపు వివరాలతో విశ్లేషణ, పోర్టల్‌లో బిల్లు నేరుగా చెల్లించుకోవటంతో పాటు ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. మొబైల్‌నెంబర్‌ను నమోదు చేసుకోవలసిన వినియోగదారులు వెబ్‌పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. ఫిర్యాదు చేయదలచిన వినియోగదారుని పేరు, మొబైల్ నెంబరు వెబ్‌సైట్‌లో నమోదు చేసిన వారికి కాల్‌బ్యాక్ సౌకర్యం కల్పించబడుతుంది. కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ (సిసిసి) నుంచి వినియోగదారునికి ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకుని సంబంధిత సెక్షన్ అధికారికి తెలియజేస్తారు.

వెబ్‌సైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బొడ్డు శేషుకుమార్, టి.వి.యస్.చంద్రశేఖర్, ఆపరేషన్స్ సిజిఎం. పి.వి.వి. సత్యనారాయణ, జనరల్ మేనేజర్లు జి.శరత్‌కుమార్, సి.శ్రీనివాసమూర్తి, ఎం.సత్యన్నారాయణమూర్తి, జి.శ్రీనివాస రెడ్డి, ఐటి విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులకు అండగా టీడీపీ




అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

నాతవరం : దళితులకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని ఎంపిపి సన్యాసి దేముడు, జెడ్పీటీసీ సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని గాంధీనగరం గ్రామంలో చంద్రన్న ముందుడగు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామాల్లోని దళితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మండల పార్టీ అధ్య క్షులు నందిపల్లి వెంకటరమణ, గాంధీనగరం సర్పంచ్ ఈశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, ఇటంశెట్టి సీతారాం, దళిత నాయకులు రామారావు, నూకరాజు, కొండబాబు, ప్రవీణ్, చిన్న, శేషు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పలకరింపు



పలకరింపు కార్యక్రమం నిర్వహిస్తున్న సిడిపిఒ శ్రీకళ

గొలుగొండ : ప్రభుత్వ ఆదేశాల మేరకు పలకరింపు కార్యక్రమం చేపట్టినట్లు నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ అన్నారు. సోమవారం పలకరింపు కార్యక్రమంలో భాగంగా గొలుగొండ మండంలోని పలు గ్రామాల్లోని ఇళ్లల్లోకి వెళ్లి చిన్నారులను పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమంలో సూపర్‌వైజర్ ఐ.సత్యవతి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవార్డుల పండుగ.. ఆస్కార్ వేడుక



### విజేతలు

లాస్‌ఏంజెల్స్: అతి పెద్ద అంతర్జాతీయ అవార్డుల కార్యక్రమమైన ఆస్కార్ వేడుక అట్టహాసంగా జరిగింది. లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రముఖ అమెరికన్ టెలివిజన్ హోస్ట్ జిమ్మీ కిమ్మెల్ ఈ షోకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. హాలీవుడ్‌కి చెందిన ఎందరో నటీనటులు ఈ వేడుకకు హాజరై ప్రేక్షకులను అలరించారు. ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డులను గెలుచుకున్న వారెవరో చూద్దాం..

ఉత్తమ చిత్రం: ది షేప్ ఆఫ్ వాటర్
ఉత్తమ దర్శకుడు: గల్లీర్మో డెల్ టోరో (ది షేప్ ఆఫ్ వాటర్)
ఉత్తమ నటి: ఫ్రాన్సిస్ మెక్‌డోర్మండ్ (త్రీ బిల్ బోర్డ్స్ అవుట్ సైట్ ఎబ్బింగ్, మిస్సోరీ)
ఉత్తమ నటుడు: గ్యారీ ఓల్డ్‌మ్యాన్ (డార్కెస్ట్ అవర్)
ఉత్తమ సహాయ నటి: అల్లీసన్ జెన్నీ (ఐ, టోన్యా)
ఉత్తమ సహాయ నటుడు: సామ్ రాక్‌వెల్ (త్రీ బిల్ బోర్డ్స్ అవుట్ సైడ్ ఎబ్బింగ్, మిస్సోరీ)
ఉత్తమ యానిమేటెడ్ చిత్రం: కోకో
ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలిం : డియర్ బాస్కెట్‌బాల్
ఉత్తమ సినీమాటోగ్రఫీ చిత్రం: బ్లేడ్ రన్నర్ 2049
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్: మార్క్ బ్రిడ్జెస్ (ఫాంటమ్ థ్రెడ్)
ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్: ఇకారస్
ఉత్తమ లఘు చిత్రం: హెవెన్ ఈజ్ ఎ ట్రాఫిక్ జామ్ ఆన్ ది 405
ఉత్తమ ఎడిటర్: లీ స్మిత్ (డన్‌కర్క్)
ఉత్తమ అలంకరణ, కేశాలంకరణ్: కజుహిరో సుజి, డేవిడ్ మాలినోవ్‌స్కీ, లూసీ సిబ్బిక్ (డార్కెస్ట్ అవర్)
బెస్ట్ సౌండ్ మిక్సింగ్: మార్క్ వీన్‌గార్టెన్, గ్రెగ్ ల్యాన్‌డార్కర్, గ్యారీ ఎ.రిజ్జో (డన్‌కర్క్)
బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్: పాల్ డెన్‌హామ్, ఆస్టర్‌బెర్రీ (ది షేప్ ఆఫ్ వాటర్)
ఉత్తమ విదేశీ చిత్రం: ఎ ఫెంటాస్టిక్ ఉమెన్ (చిలీ)
ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలిం : డియర్ బాస్కెట్‌బాల్
బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్: జాన్ నీల్సన్, గెర్డ్ నెఫ్జర్, పాల్ లాంబర్ట్, రిచర్డ్ ఆర్. హూవర్(బ్లేడ్ రన్నర్ 2049)
బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం: ది సైలెంట్ చైల్డ్
బెస్ట్ అడాప్టెడ్ స్క్రీన్ ప్లే: జేమ్స్ ఐవరీ (కాల్ మి బై యువర్ నేమ్)
బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే: జోర్డన్ పీలే (గెటౌట్)
బెస్ట్ ఒరిజినల్ పాట: రిమెంబర్ మీ(కోకో)
చిత్రం: ది షేప్ ఆఫ్ వాటర్

# పదోతరగతి పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు

**- మార్చి 15 నుండి 29 వరకు 241 కేంద్రాల్లో పరీక్షలు**
**- ఎటువంటి విమర్శలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహించాలి**
**- పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు 55వేల 493మంది**
**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం: ఈనెల 15 నుండి 29వరకు జరుగనున్న పదోతరగతి పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం విద్య, రెవెన్యూ, పోలీస్, వైద్య, ఆరోగ్యం, రవాణా, ఏపిఎస్‌ఆర్‌టిసి, జివియంసి తదితర అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి పరీక్షల నిర్వహణకు జిల్లావ్యాప్తంగా 241 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 55వేల 493మంది విద్యార్థులు ఈపరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు ముందుగానే ఆయా కేంద్రాలకు చేరే విధంగా ప్రత్యేక రూట్‌మ్యాప్‌తో పోలీస్ ఎస్కార్టుతో సురక్షితంగా కేంద్రాలకు చేర్చాలని, ఇందుకు అవసరమైన వాహనాలను సమకూర్చాలని డిప్యూటీ ట్రాన్సుపోర్టు కమిషనర్‌ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలను విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అన్ని కేంద్రాలకు ఆర్‌టిసి బస్సులను నడపాలని, విద్యార్థులకు కేంద్రాలకు గంట ముందే చేరుకునే విధంగా బస్సులను తిప్పాలని ఏపిఎస్‌ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్-2 .శిరి, సి.చంద్రశేఖర్‌రెడ్డి, బి.లింగేశ్వరరెడ్డి, జయప్రకాష్ నారాయణ్, జివియంసి ఏడిసి మూర్తి, డా.రమేష్ తదితరులతో పాటు పోలీస్, రవాణా, ఏపిఎస్‌ఆర్‌టిసి, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిందే

తక్కువ ఆదాయంతో కష్టాలు మరింత పెరిగాయి. అందువల్ల కేంద్రం రాష్ట్రాన్ని ఆదుకోవాలి. విభజన చట్టంలోని హామీలన్నీ కేంద్రం అమలు చేయాల్సి ఉంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. భౌగోళిక ప్రదేశం ఆధారంగా ఇరు రాష్ట్రాలకు ఆస్తులు పంచితే.. అప్పులు మాత్రం జనాభా ఆధారంగా పంచారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కావాలి. వెనకబడిన జిల్లాలకు ఆర్థిక సాయం, 9, 10 షెడ్యూల్ సంస్థలను విభజించాల్సి ఉంది. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు, రోడ్డు అనుసంధానం కావాల్సి ఉంది. అమరావతికి ఆర్థిక సహాయం, జాతీయ ప్రాముఖ్యత గల సంస్థలు ఏర్పాటు కావాలి. అసెంబ్లీ సీట్ల పెంపు, పన్ను విధింపు విషయాల్లో తేడాలను పరిష్కరించాలి. ఐదు కోట్ల ప్రజల రాష్ట్రంగా విభజన కష్టాలను అధిగమించాలంటే కేంద్ర సాయం అనివార్యం.

అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా..

రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా చేయగలిగాం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుని ముందుకెళ్తోంది. సహజసిద్ధ వనరులు, తీరప్రాంతం, అధిక నైపుణ్యం కలిగిన సిబ్బంది సహకారంతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగంలో నిలుపుతాం. అభివృద్ధి ఫలాలు చిట్టచివరి వ్యక్తికి చేరేవరకు నిర్విరామంగా కృషి చేస్తున్నాం. ప్రభుత్వం ఏర్పడ్డాక శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసు వ్యవస్థ ఆధునీకరణ చేశాం. వామపక్ష తీవ్రవాదాన్ని అదుపులోకి తెచ్చాం. రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేశాం. పోలీసులు కనబడకుండా పోలీసింగ్ మాత్రమే కనబడేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నాం. ఎకో, హెరిటేజ్, బీచ్ టూరిజం విభాగాల్లో ఆధునిక సదుపాయాలతో కొత్త పర్యాటక ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం. కియా మోటార్స్ కర్మాగారం అనంతపురం జిల్లాకు ఒక గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. ఆటోమొబైల్ కేంద్రంగా అనంతపురం అభివృద్ధి చెందుతోంది. చిత్తూరు జిల్లాలోని తిరుపతి ఎలక్ట్రానిక్ హబ్‌గా మారుతోంది. ఔషధ, ఏరోస్పేస్, డిఫెన్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల హబ్‌గా విశాఖ, జౌళి, ఆహార శుద్ధి కేంద్రాలుగా, కృష్ణా, గుంటూరు అభివృద్ధి చెందుతున్నాయి. కర్నూలులో ఒక అల్ట్రా మెగా ఫుడ్‌పార్క్ ఏర్పాటు కాబోతోంది. వృద్ధి గమనాన్ని సుస్థిరపరచడమే మా ప్రభుత్వ లక్ష్యం.

ఉపాధి కల్పనే లక్ష్యంగా..

యువతకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రైవేటు రంగంలో పెద్దయెత్తున ఉపాధిని ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేస్తోంది. 2019లో 10లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిచనున్నాం. 2018లో చమురు, సహజ వాయువు అన్వేషణలో ప్రభుత్వం పెట్టబడులు ఆశిస్తోంది. విజయవాడ, విశాఖ, తిరుపతి విమానాశ్రయాలు ప్రయాణికుల రద్దీ విషయంలో దేశంలోనే అధిక వృద్ధి నమోదు చేస్తూన్నాయి. భోగాపురం, ఓర్వకల్లు, దగదర్తి, దోనకొండ కొత్త విమానాశ్రయాల పనులు పురోగతిలో ఉన్నాయి. ప్రపంచంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా అమరావతి నిర్మాణం కాబోతోంది. అమరావతి ఒక పరిపాలన రాజధాని మాత్రమే కాదు, అంతర్జాతీయ కేంద్రంగా భావిస్తున్నాం. 2018లో సింగపూర్ కన్సార్టియం ద్వారా స్టార్టప్ ఏరియా మాస్టర్ డెవలప్‌మెంట్ ప్రారంభం కానుంది.

## సిగ్గుపడేలా ప్రవర్తించొద్దు

వ్యాఖ్యలను పట్టించుకోని తెదేపా, వైకాపా సభ్యులు వెల్ వద్దకు చేరుకుని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శించడంపై ఛైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఈ చర్యలు సభా సంప్రదాయాలకు వ్యతిరేకమన్నారు. క్రమశిక్షన తప్పితే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అయినా సభ్యులు వినకపోవడంతో ఛైర్మన్ రాజ్యసభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు.

## థర్డ్ ఫ్రంట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం

ఎజెండాను రూపొందించేందుకు దోహదపడుతుందని కేసీఆర్ భావిస్తున్నారు. ఆ తర్వాత సైనిక, వాయు, వైమానిక శాఖల్లో పనిచేసిన విశ్రాంత రక్షణాధికారులు, ఇతర ఉద్యోగులతోనూ కేసీఆర్ సమావేశం కానున్నారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న న్యాయ నిపుణులు, ప్రముఖ న్యాయవాదులు, అఖిల భారత రైతు సంఘాలు, వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న రైతు సంఘాల ప్రతినిధులతో కూడా సమావేశం అవుతారు. కేంద్ర ప్రభుత్వంలోనూ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల్లోనూ పనిచేసిన ఆర్థిక శాఖ కార్యదర్శులు, విశ్రాంత అధికారులు, ఆర్థిక వేత్తలతోనూ కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమవుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగ సంఘాలు, మీడియా సంస్థలు, జర్నలిస్టులు, పారిశ్రామిక వేత్తలు, కార్మిక సంఘాల ప్రతినిధులతోనూ సమావేశమయ్యేందుకు సిద్ధమవుతున్నారు. హైదరాబాద్‌తో పాటు దిల్లీ, కోల్ కతా, ముంబై, చెన్నై, బెంగళూరు లాంటి నగరాల్లో కూడా ఈ సమావేశాలను నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. వివిధ వర్గాల ప్రతినిధులతో వరుస సమావేశాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆయా వర్గాలను సంప్రదించడంతో పాటు సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా సమన్వయకర్తలను కేసీఆర్ నియమించారు. దేశం బాగుపడాలని, దేశ ప్రజలు బాగుండాలని ఆలోచించే ప్రతి ఒక్క వర్గంతో మాట్లాడడం ద్వారా ఈ దేశానికి అవసరమైన ఎజెండాను రూపొందించవచ్చని కేసీఆర్ భావిస్తున్నారు.

## వైకాపా ఎంపీలు, ఎమ్మెల్యేలు అరెస్ట్

అరెస్టు చేశారు. కత్తి మహేష్ కూడా వైసీపీ నేతలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందేదని ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. ఎన్నో రాయితీలు ఉండేవని ఆయన అన్నారు. చంద్రబాబు కేంద్రంతో లాలూచీ పడి తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని మరో ఎంపీ విజయ్ సాయి విమర్శించారు. ఈనెల 21న అవిశ్వాస తీర్మానం పెడతామని, సమావేశాలు ఆఖరి రోజున తమ ఎంపీలు తమ పదవులకు రాజీనామాలు చేస్తారని ఆయన అన్నారు.

## ఆందోళనల మధ్య రాజ్యసభ వాయిదా

వినిపించుకోలేదు. ఇదే సమయంలో కావేరీ జల వివాదంపై అన్నాడీఎంకే సభ్యులు సైతం ఆందోళన చేపట్టడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు డిప్యూటీ ఛైర్మన్ కురియన్ ప్రకటించారు.

# పెదపూడి ఎస్సై కిషోర్ బాబును వెంటానే సస్పెండ్ చేయాలి

**- డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి .కన్నబాబు డిమాండ్ - పోలీస్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలు**

పెదపూడి : పోలీసు వేధింపులతో మనస్థాపానికి గురైన ఓ వైసీపీ కార్యకర్త ఆత్మహత్యయత్నం చేసాడు తూర్పుగోదావరి జిల్లా పెదపూడి మండలం గంర్రేడు గ్రామానికి చెందిన ఏకాసిపై సరిహద్దు వివాదంలో కేసు నమోదయింది అయితే ఈ వ్యవహారం ఎమ్మార్వో కోర్ట్ పరిధిలో ఉందని ఏకాసి పోలీసులకు చెప్పినప్పటికి పదే పదే స్టేషన్ కు పిలిపించి దుర్భాషలాడుతూ కోడుతున్నారని బాధితుడు ఆరోపించాడు.

ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఏకాశి స్టేషన్ ముందు పురుగుల మందు సేవించాడు అపస్మారక స్థితిలో ఉన్న ఏకాశిని బంధువులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అయితే రాజకీయంగా ఆయను ఎదుర్కోలేకే ఇలాంటి చేష్టలకు పాలపడుతున్నారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు

స్థానికులను వివరణ కోరగా:ఈ విషయం మాకు 10గంటలకు తెలిసి మేమంతా ఏకాశి వద్దకు వెళ్ళాము పోలీసులు ఎందుకు కొట్టారు అని అడిగాము ఉరేయ్ నిన్ను వదిలే ప్రసక్తే లేదు నీ మీద రౌడీ షీటర్ ఓపెన్ చేస్తా నిన్ను 70 సంవత్సరాలు పాటు నీకు నిద్ర లేకుండా చేస్తానని పెదపూడి ఎస్సై కిషోర్ బాబు బెదిరించరాని ఇదే ధోరణిలో కిషోర్ బాబు సహపురం గ్రామనికి చెందిన రాయుడు సత్యనారాయణ వ్యక్తి పై కూడా తన సాడిజం చూపించి ఆ వ్యక్తి కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకునేలా చేసింది.

ఈ పెదపూడి ఎస్సై కిషోర్ బాబే ఇలాంటి కీచక,రాక్షస,దౌర్జన్య,లాంచగొండి, ఎస్సైను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా సూపరిండెంట్ ఆప్ పోలీస్ విశాల్ గున్నీ దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు, ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు

ఎఫ్ ఐ ఆర్ ఎందుకు నమోదు చేయలేదు?

డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాటలలో

దౌర్జన్యంగా పోలీస్ స్టేషన్కుకు తీసుకొచ్చి మానసికంగా శారీరకంగా వేధింపులకు గురిచేసి పురుగుల మందే శరణ్యం అనే విధంగా పురుగుల మందుతాగడానికి కారణమైన ఎస్సై కిషోర్ బాబును వెంటనే సస్పెండ్ చేయకుండా ప్రభుత్వం ఏం చేస్తుంది ఏకాశిని పశువును బాధినట్టు కొట్టవలిసిన అవసరం ఏంటి? అతడి పై ఎఫ్ ఐ ఆర్ ఎందుకు నమోదు చేయలేదు? అని పోలీస్ వారిని ప్రశ్నించగా పోలీస్ వారు చాలా చాకచక్యంగా అతని పేరు సీడీ ఫైల్లో నమోదుచేస్తామని చెప్పారు ఇదే ధోరణిలో గత సంవత్సరం జులై 10వ తేదీన సహపురం గ్రామంలో రాయుడు సత్యనారాయణ అనే వ్యక్తి కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఇలాంటి ఆత్మహత్యలకు కారణమైన ఎస్సైను ఎందుకు సస్పెండ్ చేయడంలేదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఈలాంటి ఎస్సై లపై చర్యలు తీసుకోవాలన్నారు .

# నిరంతర నైపుణ్య శిక్షణతో మెరుగైన ప్రగతి



విశాఖపట్నం నిరంతర నైపుణ్య శిక్షణతో మెరుగైన ప్రగతిని విద్యార్థులు కనబరచడం సాధ్యపడుతుందని లింగ్విస్టిక్స్ రీసెర్చ్ సొసైటీ కార్యదర్శి చల్లా కృష్ణవీర్ అభిషేక్ అన్నారు. ఆర్ రిఫ్రాక్టరీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యంత్రాల నిర్వహణ, మెటీరియల్స్ వినియోగం, పరిశ్రమల్లో పనిచేసే సామర్థ్యం పొందే విధంగా అందించే నైపుణ్య శిక్షణ ఉపాధి పొందడంలో ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. సంస్థ డైరెక్టర్ రాయప్రోలు సూరజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన శిక్షణను అందించడం జరుగుతోందన్నారు.

# 10 న అవంతీ ఇంజినీరింగ్ కాలేజీలో జాబ్ మేళ

భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు అవంతి గ్రూప్ కాలేజీలు ఆద్వర్యంలో ఉద్యోగ కల్పన లో బాగంగా టెన్త్, ఇంటర్, డిగ్రీ,పి.జి, డిప్లొమా, ఇంజనీరింగ్, ఫార్మసీ, పొసైన నిరుద్యోగ యువతీయువకుల కొరకు ఈ నెల పదిన అవంతీ ఇంజనీరింగ్ కళాశాల లో మెగా జాబ్ మేళా కు పద్నాలుగు కంపినీలు వస్తున్నాయని. నిరుద్యోగ యువతీయువకులు jobskills.apssdc.in నందు తప్పనిసరిగా చేసుకోవాలని పదిన అవంతీ ఇంజనీరింగ్ కళాశాల తగరపువలస నందు నమోదు చేసుకున్న రెఫెరెన్స్ నెంబర్ తో పాటు విద్యార్హత సర్టిఫికేటేలు ఒరిజినల్,మరియు జెరాక్స్ అదార్ రేషన్ కార్డ్ జెరాక్స్ కాపీలు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో హాజరు కావలిసింది గా అవంతీ గ్రూప్ కళాశాల చైర్మన్ మరియు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18004252422 మరియు 7013342667 ను సంప్రదించగలరు.

# నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**ఏయూ వీసి ఉమా మహేశ్వర రావు**




ఆంధ్రా యూనివర్శిటీ : యువత నూతన సాంకేతికతను అందిపుచ్చుకునే ప్రయత్నం చేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో 'డాటా అనలటిక్స్ యూజింగ్ ఆర్' సదస్సును ఆయన ప్రారంభించారు. ఏయూ సెంటర్ డాటా అనలటిక్స్ సౌజన్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కాలనుగుణంగా మారుతున్న సాంకేతికతను ఒడిసిపట్టాలని పిలుపునిచ్చారు.

సదస్సు అద్యక్షురాలు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి మాట్లాడుతూ డాటా అనలటిక్స్ నేడు ఎంతో అవసరమన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం.శశి మాట్లాడుతూ వర్తమాన సాంకేతిక ప్రపంచంలో డాటా అనలిటక్స్ ప్రాముఖ్యతను వివరించారు. సదస్సు సమన్వయకర్త, సిఎస్ఇ విభాగాధిపతి ఆచార్య పి.ప్రజ్ఞ సదస్సు నివేదిక అందజేశారు. కార్యక్రమంలో ఆచార్య ఎస్.కె భట్టి, డాక్టర్ ఎస్.అరుణ, ఆచార్య డి.భారతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు, విద్యార్థినులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గీతం సిఎస్ఐ విభాగం ఆధ్వర్యంలో సాంకేతిక ఉత్సవం

విశాఖపట్నం : కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ విభాగం అధిపతి ప్రొఫెసర్ సిబా ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సాఫ్ట్‌వేర్ రంగంలో సృజనాత్మకకంతతో ఉండే వారికి, క్రౌడ్ సోర్సింగ్ వంటి పరిజ్ఞానం కలిగిన వారికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పైర్ ఎడ్జ్ ఐటి సొల్యూషన్స్ సిఓఓ నరేంద్ర నేరెళ్ళ గౌరవ అతిధిగా హాజరు కాగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అధ్యక్షత వహించారు.

# ఎస్డీఐలో ట్రైనర్ ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభం

ఆరిలోవ : స్థానికంగా వున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో భారతదేశం లోనే మొట్టమొదటి సారిగా హైడ్రోకార్బన్ సెక్టర్ స్కిల్ కౌన్సిల్ వారిచే ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభించారు. హిందుస్తాన్ పెట్రోలియం కార్పోరేషన్‌కు చెందిన డెప్యూటీ జనరల్ మేనేజర్లు కె.నగేష్, వి.వి.మురళికృష్ణ, నల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

పెట్రోలియం సెక్టారులో ఎల్పీజీ, రిటైల్ విభాగాలలో కనీసం 10 లక్షలమందికి వచ్చే 3 సంవత్సరాలలో ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు 11 విభిన్న కోర్సులను రూపొందించినట్టు నగేష్ తెలిపారు. ఏ రంగం లోనైనా నైపుణ్యత వుంటేనే నేటి పరిస్థితులలో మనుగడ సాధ్యమని, శిక్షకులకు శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నం కేంద్రాన్ని ఎంచుకోవడం గర్వ కారణమని మురళీకృష్ణ అన్నారు. దేశం నలు చెరగుల నుండి వచ్చిన ఔత్సాహిక అభ్యర్థులను నల్లి శ్రీనివాస రావు అభినందించారు.

రెండు వారాల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో 60 మంది అభ్యర్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ముందు మీ నాయకుని మెడలు వంచండి

**- టీడీపీ చర్యలు అమానుషం**

- ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయి
- నాలుగు సంవత్సరాలు మోదీని ఆహా!.. ఓహో!.. అన్న వారు ఇపుడు ఛీకొడతారా
- నగర భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమకుమారి



విశాఖపట్నం : తెలుగు మహిళా కార్యకర్తలు ప్రధాని మోడీ పై చేస్తున్న వ్యతిరేక కార్యక్రమాన్ని తీవ్రంగా బీజేపీ మహిళామోర్చా ఖండిస్తుంది. సోమవారం టిడిపి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోదీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రానికి ఏమీ చేయలేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ వేషధారణలో ఉన్న వ్యక్తి మెడలు పట్టుకుని వంచే తెలుగు మహిళలు చేసే సన్నివేశాన్ని భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. ప్రేమ కుమారి తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ బీజేపీ మిత్ర ధర్మం పాటించి ఆంధ్రరాష్ట్రానికి అభివృద్ధి కి సహకరిస్తుంటే తెలుగుదేశం పార్టీ ఈ విధం గా ప్రధాని ని బీజేపీ పార్టీ ని రాష్ట్రము లో దోషిగా చిత్రీకరించడం అత్యంత దిగజారుడు రాజకీయం.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు చేస్తున్న అభివృద్ధి తమ ఘనత అని చెప్పుకొంటున్న తెలుగుదేశం నాయకులు కేంద్రం ఇస్తున్న నిధులకు లెక్కలు చెప్పక,తిరిగి బీజేపీ పై కేంద్ర ప్రభుత్వం పై ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం అత్యంత హేతునియం..ఇప్పటికైనా బీజేపీ పై ఈ అబద్ధపు ప్రచారం అపకపోతే తీవ్రపరిణామాలు తప్పవు అని హెచ్చరిస్తున్నాం.కేంద్రం ఇస్తున్న నిధులు ఎం చేశారో అసెంబ్లీ సాక్షిగా బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదిస్తుంది.ప్రజలకు బీజేపీ వాస్తవాలు తెలియజేయడం కూడా జరుగుతుంది.మీకు మీ మహిళా కార్యకర్తలకు చేతనైతే మీ నాయకుని మెడ పట్టుకొని అడగండి పోలవరం నిధులు ఏమై పోయాయి అని రాజధాని నిధులు కేంద్రం ఇస్తున్న నిధులు ఎక్కడ ఎంత ఖర్చు పెట్టారో అని దమ్ము ఉంటే కేంద్ర నిధులపై మీ నాయకుణ్ణి శ్వేతపత్రం ప్రవేశపెట్టామనండి అసెంబ్లీ సాక్షిగా అంతే కానీ మీరు ప్రధాన మంత్రి ని కించపరిచే విధంగా ప్రవర్తించడం మహిళలు గా అనైతిక చర్య గా బీజేపీ మహిళామోర్చా గా తీవ్రంగా ఖండిస్తున్నాం.మీరు తక్షణమే క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనక తప్పదు అని హెచ్చరిస్తున్నాం.కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న మహిళా అభివృద్ధి పథకాలు విస్తృతం గా అమలు చేస్తున్న ప్రధాని మోడీ గారిని తెలుగు మహిళలు కించపరచడం చాల దురదృష్టకరం.గత నాలుగు సంవత్సరాలుగా కేంద్రం లో రాష్ట్రము లో బాగస్వామ్యులుగా పభుత్వంలో వుండి మరో సంవత్సరంలో ఎన్నికలు అని తెలుగుదేశం పార్టీ ఈ విధం గా బీజేపీ పార్టీ ని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రము లో దిగజార్చే విధంగా ప్రజలను తప్పుదోవ పట్టించడం అత్యంత నీచ రాజకీయాలు గా బీజేపీ పార్టీ భావిస్తుంది.ఇప్పటి కైనా ప్రజలకు వాస్తవాలు చెప్పి మిత్రధర్మం పాటిస్తే మంచిది లేకపోతే ప్రజలే మీకు సరైన సమాధానం చెప్తారు..బీజేపీ పార్టీ గా రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న అభివృద్ధి, ఇస్తున్న నిధులు రాష్ట్ర ప్రజలకు చెప్పడం జరుగుతుంది.

# పూడిమడకలో ఇంటిపన్నుల వసూళ్ళలో కుంభకోణం

**ఇంటిపన్ను వసూళ్ళలో అక్రమాలకు పాల్పడిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**

**జాయింట్ కలెక్టర్ సృజనకు ఫిర్యాదు**



అచ్యుతాపురం: జిల్లాలో అతి పెద్ద మత్స్యకార గ్రామమైన పూడిమడకలో గ్రామ కార్యదర్శి ఇంటి పన్నులు వసూళ్ళలో 20 లక్షల రూపాయలు అక్రమ వసూళ్ళు చేసి స్వాహా చేసారని పూడిమడక మాజీ సర్పంచ్ చేపల వెంకటరమణ, మాజీ ఉప సర్పంచ్ చోడిపల్లి అప్పారావు ఆరోపించారు. పూడిమడక గ్రామ పంచాయితీ కార్యదర్శి ఇంటి పన్ను వసూళ్ళలో అక్రమాలకు పాల్పడ్డారని దీనిపై ఉన్నతస్థాయి దర్యాప్తుచేసి చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సృజనకి ఫిర్యాదు చేసారు. పూడిమడక గ్రామ కార్యదర్శి గ్రామ పంచాయితీలో జాలారిపాలెం, పూడిమడక, కొండపాలెం, కడపాలెం గ్రామాలలో గల 3,126 ఇండ్ల నుండి ఇంటి పన్నులు రూ॥ 8,39,604/-లు వసూలు చేయవలసి ఉండగా ఒకక్కరి నుండీ రూ॥ 800/-ల నుండి రూ॥ 1,000/-ల వరకూ రశీదులో చూపని నగదు సుమారు రూ॥ 20,00,000/-ల పైబడి అక్రమ వసూలు చేసారన్నారు. అచ్యుతాపురం సెజ్‌లో పూడిమడక గ్రామం తొలగిస్తారని ఎంత ఎక్కువ ఇంటి పన్ను చెల్లిస్తే అంత ఎక్కువ ప్రభుత్వం పరిహారం వస్తుందని నిరుపేదలను, నిరక్షరాశ్యులైన మత్స్యకారులను ఎక్కువ ఇంటి పన్ను కట్టడం తప్పనిసరని నమ్మబలికి అక్రమ వసూళ్ళు చేసారన్నారు. జిల్లా చరిత్రలో ఇంత అతిపెద్ద ఇంటిపన్నుల అక్రమ పసూళ్ళపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించి దోషులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అందించిన వారిలో మేరుగు అప్పలనాయుడు, చోడిపల్లి పెంటయ్య, మేరుగు అప్పలరాజు (10 వార్డు మెంబరు) తదితరులు ఉన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం



గాజువాక: పెదగంట్యాడ మండలం వెంకన్నపాలెం ఉప్పరకాలనీలో ఆదివారం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. అయితే బాధితులను గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి, మాజీ మేయర్, గాజువాక వర్తక సంఘం అధ్యక్షులు తిప్పల చిన అప్పారావులు సోమవారం కలిసి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ అగ్నిప్రమాదం వలన చాలా కుటుంబాలు పూర్తిగా నిరాశ్రులైయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిగా సహాయ సహకారాలను అందించవలసిన అవసరం ఉందని అన్నారు. వారు కోలుకునే విధంగా ఆర్థికంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలను అధికారులు అందించాలన్నారు. వారికి పక్కా గృహాలను పూర్తి సబ్సిడితో నిర్మించి ఇవ్వాలని అన్నారు. ఒక్కొక్క కుటుంబానికి రూ. 5లక్షల నష్టపరిహారాన్ని అందించాలని, ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని అన్నారు. తనవంతు వారికోసం అన్ని విధాలుగా ఆదుకునేందుకు సహాయ సహకారాను అందించనున్నట్లు తెలిపారు. అనంతరం పిల్లలకు దుస్తులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి యువసేన అధ్యక్షులు పోలీస్‌నాయుడు, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల జెఏసిని

# వెంటనే చర్చలకు పిలవాలి

**కార్మికుల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ చర్యలు ఆపాలి**

**సమానపనికి సమాన వేతనం, కాంట్రాక్టర్ వ్యవస్థరద్దు, సర్వీస్‌లు రెగ్యులరైజ్ చేయాలి**

**విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు విశాఖ కార్మికసంఘాలు, ప్రజాసంఘాల సంపూర్ణ మద్దతు**

**రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల ఉద్ఘాటన**

విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల జెఏసి నాయకులతో చర్చలు జరిపి వారి డిమాండ్లు పరిష్కారం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పేర్కొన్నారు. నగరంలోని సిఐటియు ఆధ్వర్యంలోని వివిధ కార్మిక సంఘాల నాయకులతో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వరంగ సంస్థల కార్మిక సంఘాల నాయకులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని సంఘటిత, అసంఘటిత రంగాల నాయకులు పాల్గొని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ఫిబ్రవరి 20 నుండి చేస్తున్న నిరవధిక సమ్మె పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల జెఏసి నాయకులతో చర్చలు జరిపి వారి డిమాండ్లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థల్లో గొడ్డుచాకిరి చేస్తూ కట్టుబానిసలుగా ఉన్నా ప్రభుత్వ వైఖరి మారడం లేదని అందువల్ల అనివార్యంగా ఈ సమ్మె కొనసాగింపబడుతున్నదన్నారు. సుప్రీంకోర్టు 2016లో ఇచ్చిన తీర్పులో స్పష్టం చేస్తూ సమాన పనికి - సమాన వేతనం కార్మికుల హక్కు అంటూ డిమాండ్ చేశారు. తక్షణం విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల నాయకులతో చర్చలు జరిపి వారి సమ్మెను తక్షణం పరిష్కారం చేయాలని కోరుతున్నామన్నారు. లేని యెడల విద్యుత్ కార్మికులకు మద్దతుగా ప్రజాఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. జగ్గునాయుడు, జి.కోటేశ్వరరావు, పబ్లిక్‌సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, డిసిఐ నాన్ ఎగ్జిక్యూటివ్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వి.ఎస్.పద్మనాభరాజు, స్టీల్‌ప్లాంట్ యూనియన్ నాయకులు పి.వి.ఎస్.బి. శీనివాసరాజు, హెచ్‌పిసిఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధానకార్యదర్శి కె.సత్యనారాయణ, డిఫెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు రెడ్డి.వెంకటరావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సాగర్, ఎల్ఐసి యూనియన్ నాయకులు ఎం.కామేశ్వరి, వర్కింగ్ ఉమెన్ కన్వీనర్ పి.మణి, ఈస్ట్‌కోస్ట్ రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.వి.ఎల్. నరసింహులు, విశాఖ పోర్టు స్టీవ్‌డోర్ మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ నాయకులు బి.జగన్, జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి టి.నూకరాజు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ జిల్లా నాయకులు ప్రేమ చంద్రశేఖర్, తోపుడుబళ్ళు యూనియన్ నాయకులు సింహాచలం, హోటల్ యూనియన్ నాయకులు వై.రాజు, సిఐటియు నాయకులు డి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తగిన న్యాయం చేయాలి

**శెట్టి వెంకటరమణ**

అనకాపల్లి ... పార్టీని కష్టకాలంలో నిలబెట్టిన కార్యకర్తలకు, నాయకులకు, తగిన న్యాయం చేయాలని మండల ప్రచార కార్యదర్శి, ఎఎంసీ డైరెక్టర్, ఎంపిటీసీ శెట్టి వెంకటరమణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి దాడి వీరభద్రరావు 2014 ఎన్నికల ముందు పార్టీని వీడిచి వెళ్లినప్పటికీ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ అధినేత ఆదేశాల మేరకు కోర్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు టీడీపీని బలోపేతం చేసి 2014 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అనకాపల్లి మండలంలో అత్యధిక స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. తరువాత జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధినేత ఇచ్చిన ఆదేశాల మేరకు 17 రోజుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలను అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు.

గెలిచి నాలుగేళ్లు పూర్తయినప్పటికీ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోయి అసహనంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిందనే ఆనందం ఎప్పుడూ లేదన్నారు.

పార్టీని నమ్ముకున్నవారికి తగిన న్యాయం జరగడంలేదని, ఆయన అన్నారు.

# గీతం విద్యార్థినులకు 'యోగ-ధ్యాన' శిబిరం



సాగర్‌నగర్ : యోగ మార్గం - ధ్యానం ద్వారా జీవితంలో ఆరోగ్యంగా, వత్తిడులను ఎదుర్కొంటూ ఏ విధంగా ముందుకు సాగవచ్చో తెలియజేస్తూ స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఆధ్వర్యంలో సోమవారం తేది: 05-03-2018 న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. యోగ నిపుణురాలు, గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఝాన్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో దాదాపు వందమందికి పైగా విద్యార్థినులు పాల్గొని సూర్య నమస్కారాలు, ధ్యాన ముద్రలు, శ్వాస క్రియలపై అదుపు సాధించడం వంటివి సాధన చేశారు. సూర్య నమస్కారం వంటివి రోజుకు మూడు విడతలుగా సాధన చేయడం ద్వారా ఆలోచనలలో మార్పు వస్తుందని యోగ శిక్షకురాలు సూచించారు.

**నౌకానగర్‌లో గీతం ఎన్ఎస్ఎస్ శిబిరం:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్-ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో స్థానిక నౌకానగర్‌లోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం తేది: 05-03-2018 న ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వి.స్వామి, ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.బాబూరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గాకుమారి తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్‌ను నిర్వహించడంతో పాటు గీతం ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో యోగ సాధన ద్వారా ఏ విధంగా ఏకాగ్రత పెంపకోవచ్చునో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వివరించారు.


# విజయభాను సంపాదకీయం

## ఆయుధాలతో ప్రళయమే

అమెరికా పోటీగా చైనా ఆయుధ వ్యవస్థను పెంచుకుంటుంది. ఈ పరిణామం అనివార్యంగా భారత్‌పై పడుతుంది. ఇక ఈ పోటీకి అంతం ఎప్పుడూ ఉండదు. ఆయుధాల ద్వారా భద్రత చేకూరుతుందనే తప్పుడు ఆలోచనాధోరణి నుంచి బయటపడినప్పుడే ప్రపంచానికి ఈ ముప్పు తప్పుతుంది. నాటో రక్షణ వ్యవస్థలకు దొరకకుండా లక్ష్యాన్ని ఛేదించే కొత్తరకం క్షిపణులను తయారు చేసుకున్నట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించడంతో పెద్ద రాజ్యాల మధ్య మళ్ళా ఆయుధపోటీ తీవ్రమవుతుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా విధానం వల్ల మళ్ళా ప్రచ్ఛన్నయుద్ధం తలెత్తే ప్రమాదం ఉందని అమెరికా శిబిరంలోని వారు వ్యాఖ్యానిస్తున్నారు. కానీ పుతిన్ మాత్రం అమెరికా విధానమే తాము కొత్త ఆయుధాలు రూపొందించుకోవడానికి ప్రేరేపించిందని ఆరోపించారు. పుతిన్ వెల్లడించిన వివరాల ప్రకారం- రష్యా రూపొందించుకున్న కొత్త క్షిపణి అణుశక్తితో తక్కువ ఎత్తులో ప్రయాణిస్తుంది. అమెరికా రక్షణ వ్యవస్థకు దొరకకుండా సాగడమే కాకుండా, ఎంత దూరమైనా ప్రయాణించగలదు. ఆకాశం నుంచి ఉల్క మాదిరిగా దూసుకువచ్చే మరో క్షిపణి ధ్వని కన్నా అనేక రెట్లు వేగంగా ప్రయాణించగలదనీ, అజేయమైనదని పుతిన్ వివరించారు. రష్యా పార్లమెంటులో ఈ వివరాలను వెల్లడించిన పుతి న్, ఈ సందర్భంగా వీడియో ద్వారా క్షిపణులను ప్రదర్శించారు. రష్యా అధ్యక్ష ఎన్నిక ఈ నెల పద్దెనిమిదవ తేదీన జరుగనుంది. ఈ ఎన్నిక నేపథ్యంలో ప్రజాభిమానం పోగు చేసుకోవడాని కి పుతిన్ ఈ క్షిపణుల కథనాన్ని వినిపించారని అమెరికా శిబిరం అంటూనే, రష్యా విధానం ఆయుధ పోటీని పెంచేదిగా ఉందని కూడా తప్పు పడుతున్నది. పుతిన్ రష్యాలో బలమైన నాయకుడిగా అవతరించారు. రాబోయే ఎన్నికలలో ఆయన గెలుపు దాదాపు ఖాయమనే అభిప్రా యం వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో నిరాధారమైన కథనాలు వినిపించవలసిన అవసరం పుతిన్‌కు లేదు. పైగా అగ్రరాజ్యమైన అమెరికాను రెచ్చగొట్టే, కీలకమైన ప్రకటనలను అంత అలవోకగా చేస్తారని ఊహించలే ము. పుతిన్ చెబుతున్న కొత్తరకం క్షిపణులు ఇంకా అమ్ముల పొది లో చేరనప్పటికీ, చివరి దశ తయారీలోనైనా ఉండి ఉంటాయని భావించవచ్చు. ఇప్పటికే భూగోళాన్ని అనేకసార్లు సర్వనాశనం చేయగలిగే ఆయుధాలు కుప్పలుతెప్పలుగా ఉన్నా యి. ఈ పరిస్థితుల్లో రష్యా మళ్ళా కొత్తరకం క్షిపణులను తయారు చేయడం సమర్థనీయం కాదు. కానీ ఈ ఆయుధ పోటీ పెరుగడంలో అమెరికా బాధ్యత కూడాఉన్నది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో, ఆ తరువాత ఆయుధ వ్యవస్థ తగ్గింపు ఒప్పందా లు కుదిరాయి. ఈ నిరాయుధీకరణ పరిణామాన్ని మరింత ముందుకు తీసుకుపోతే బాగుండేది. క్షిపణి ప్రయోగ వ్యవస్థల తగ్గింపు కోసం 1970 దశకంలోనే వ్యూహాత్మక ఆయుధాల పరిమితి చర్చలు (సాల్ట్) సాగి రెండు ఒప్పందాలు కుదిరాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో ఇదొక పెద్ద ముందడుగుగా చెప్పుకోవచ్చు. 1986లో రెక్జవిక్‌లో అమెరికా అధ్యక్షుడు రీగన్, సోవియెట్ యూనియన్ అధినేత గోర్బచేవ్ సమావేశమైన నేపథ్యంలో దీర్ఘశ్రేణి వ్యూహాత్మక ఆయుధాలు తగ్గించుకోవడం సాధ్యమయ్యేదే. కానీ అమెరికా క్షిపణి నిరోధక వ్యవస్థపై పరిశోధనలు మొదలుపెట్టడం వివాదాస్పదమైంది. ఆ తర్వాత 1990 దశకం ఆరంభంలో వ్యూహాత్మక ఆయుధ తగ్గింపు ఒప్పందాలు (స్టార్ట్1, స్టార్ట్ 2) కుదిరాయి. సోవియెట్ యూనియన్ విచ్ఛిన్నమైనా, అణ్వాయుధాలు గల రష్యా, మూడు రిపబ్లిక్‌లు నిరాయుధీకరణ స్ఫూర్తిని కొనసాగించాయి. ప్రచ్ఛన్నయుద్ధం కూడా ముగిసినందువల్ల ఆయుధ పోటీ సమసిపోతుందనే అభిప్రాయం నెలకొన్నది. కానీ మళ్ళా ఆయుధ పోటీ కొత్త రూపం సంతరించుకొని ముందుకురావడం ఆందోళనకరం. రష్యా తాజాగా కొత్త క్షిపణులను తయారుచే యడం గతంలో కుదిరిన నిరాయుధీకరణ ఒప్పందాలను ఉల్లంఘించడమేనని అమెరికా విమర్శిస్తున్నది. కానీ అమెరికా క్షిపణి నిరోధక వ్యవస్థను నిర్మించుకోవడం వల్లనే తాము దానికి అతీతమైన క్షిపణి వ్యవస్థను వృద్ధి చేసుకోవాల్సి వచ్చిందని పుతిన్ విమర్శించడం గమనార్హం. ఆయుధాలు భద్రత కల్పించినట్టు కనిపిస్తుంది కానీ, ఈ ఆయుధ పోటీ పెరిగే కొద్దీ ప్రమాదం పెరుగుతుంది. అమెరికా, రష్యా, చైనా మొదలైన పెద్ద దేశాలు ఈ భారీ ఆయుధ సంపత్తి తమకు భద్రత కల్పించలేదని గ్రహించాలి. ఎప్పుడూ ఒక దేశాన్ని మించి మరో దేశం ఆయుధాలను తయారుచేస్తూనే ఉంటుంది. ఈ పోటీ ఒక దగ్గర ఆగదు. ఆకాశంలో గూఢచార ఉపగ్రహాలు తిరుగుతున్నాయి. సముద్రంలో జలాంతర్గాములు తిరుగుతున్నాయి. ఖండాంతర క్షిపణులు తయారయ్యాయి. వీటికి రక్షణ వ్యవస్థలు ఏర్పడ్డాయి.

# 8న ఉచిత వైద్యశిబిరం

విజయనగరం: ఈ నెల 8వ తేదీ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంకు చెందిన రోషిణి ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో విజయనగరంలోని మూడు లాంతర్ల సమీపంలో గల మణిపాల్ ఆసుపత్రిలో మహిళలకు ఫెర్టిలిటీకి సంబంధించి ఉచిత వైద్య సేవాశిబిరం నిర్వహిస్తున్నామని ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.రామామణి అన్నారు. సోమవారం ఉదయం మణిపాల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 8వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత వైదయ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో తొలుత ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ బి.నరసింహవర్మ వైద్యశిబిరం నిర్వహణకు సంబంధించిన ఆహ్వానప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పిఆర్ఓ రమణారావు తదితరులు పాల్గొన్నారు.




*వైద్యశిబిరం పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం.*

# జిల్లా కేంద్రంలో మీకోసం 150 వినతులు



విజయనగరం: విజయనగరం జిల్లా కేంద్రంలో సోమవారం కలక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ (మీకోసం) జిల్లి సంయుక్త కలక్టర్-2 కె.నాగేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలాదూరం నుంచి వచ్చి తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూసే అర్జీదారులను మనం ఇబ్బంది పెట్టరాదని అన్నారు. వ్యవప్రయాసలకు ఓర్చి వచ్చిన వారికి పరిష్కారమయ్యే సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. పిష్కారం కాని వాటికి సంబంధిత శాఖలకు పంపించి సమాచారాన్ని వెంటనే వారికి ఇవ్వాలని తెలియజేశారు. గృహనిర్మాణం, విద్యుత్, సాగునీరు, రెవిన్యూ, భూ సమస్యలు తదితర సమస్యలపై 150 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి అనిత, స్పెషల్ డిప్యూటీ కలక్టర్ బాలత్రిపుర సుందరి, వివిధ జిల్లా అధికారులు, వివిధ మండలాలనుంచి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

# వినియోగదారుల దినోత్సవం సంయుక్తంగా నిర్వహించాలి

విజయనగరం: ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని తు.తు.మంత్రంగా కాకుండా వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా యంత్రంగం రెండు డివిజన్లలో మార్చి 15న పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా పౌరవేదిక అధ్యక్షులు, జిల్లా వినియోగదారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ కోరారు. ఈ మేరకు సోమవారం జరిగిన మీ కోసం కార్యక్రమంలో ఆయన జిల్లా జాయింట్ కలక్టర్-2 నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు.

మండల స్థాయిలో జరిగే ఆహార సలహా కమిటీల్లో సంఘప్రతినిధులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రంపునవ్యవస్థీకరించాలని, జిల్లా వినియోగదారుల రక్షణ కేంద్రం ఏర్పాటుచేయాలని, వెంటనే చైతన్య సదస్సులు పెట్టాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్షులు టి.ఎస్.ఎన్.మూర్తి, ప్రధాన కార్యదర్శి జె.సీతారాం, ఉపాధ్యక్షులు ముప్పాల నరసింగరావు, ఎం.వి.రమణమూర్తి, గంటి సురేష్‌కుమార్, డి.సురేష్, టి.ధనంజయాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.ఎం.లపై లోక్‌సత్తా గరం..గరం




విజయనగరం: గడచిన మూడు నెలలుగా బ్యాంకింగ్ వ్యవస్థచాలా ఘోరంగా తయారైందని, బ్యాంకుకు వెళితే విత్‌డ్రాస్‌లేవని, ఎటిఎంలు మొండిచేయి చూపెడుతున్నాయని లోక్‌సత్తా పార్టీ రాష్ట్రఅధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఆరోపించారు. సోమవారం కలక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తదుపరి మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాంకు వినియోగదారులు వారివారి అవసరాల మేరకు బ్యాంకులకు వెళ్తే వారి డిపోజిట్ మొత్తాలని కూడా తీసుకోలేని స్థితిలోకి నెట్టివేశారని బోర్‌బ్యాంకింగ్ దర్జాగా రాజ్యమేలేతుందని విమర్శించారు. శుభకార్యాలు చాలామంది వాయిదా వేసుకుంటున్నారని కొందరు విద్యార్థులు ఫీజులు కట్టలేని నిస్సాహాయ స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. వెంటనే గవర్నర్, ముఖ్యమంత్రి అత్యవసర సమస్యగా దీనిని పరిగణించి చర్యలు తీసుఓవాలని కోరారు. ఈ మేరకు జిల్లా యంత్రాగానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొన్నేటి చిన్నారావు, ఎస్.శ్రీను, వేంకటరమణ, అమృత, ప్రియాంక, భారతి, రేణుక తదితులు పాల్గొన్నారు.

# బ్యాక్‌లాగ్ పోస్టుల దరఖాస్తు గడువు పెంచండి

విజయనగరం: ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల నియామకానికి ఈనెల 4వ గడువుతేదీ ముగిసిందని కనీసం 10 రోజులు గడువు పొడిగించాలని ఎస్సీ, ఎస్టీ మోనటరింగ్‌కమిటీ సభ్యులు శీర రామారావు జిల్లా కలక్టర్ వివేక్ యాదవ్‌ను కోరారు. సోమవారం పార్వతీపురం ఐటిడిఎ కార్యాలయంలో జరిగిన మీ కోసం కార్యక్రమంలో ఈ మేరకు వినతి పత్రం ఇచ్చారు. చాలామంది దరఖాస్తులు చేసుకోలేక పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం పరిశీలిస్తామని కలక్టర్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## సమయం కవి

### ఊహల-పల్లకి

కల-కల-కల
కిల-కిల-కిల
కోకిలమ్మ కుహ; కుహ;లు చేశావె!
గల -గల -గల
గిల-గిల-గిల
గోదావరి నడకల్లా!
వోయిలు -వొలక బోసావె!
చల - చల- చల
చిల-చిల-చిల
వాన చినుకుల్లా!
వాలావే - నా ఒంటిపైనా!
...॥కల॥
జల-జల-జల
జిల-జిల-జిల
అంతర జాలం చూపించవే ఇకనైనా!
వేయనా!... తీయనా!
తియ్యినా!... వేయనా!
జమ చెయ్యినా!
నా ఆర్థిక లావాదేవీలు
నీ కుహ:రంలో
తేలనా!... ములగనా!
ములగనా!.. తేలనా!
తేలి - తేలి- ములగనా!
నీ నది నీటి మడుగులో
డల - డల - డల
డిల- డిల- డిల
దమరుకం మ్రోగించనా
నీ మదిలోనా! ...॥కల॥
బల - బల-బల
బిల-బిల-బిల
తిరిగానే - తిరిగానే నీ చుట్టూ బొంగరంలా!
ఓనాడు
పల - పల-పల
పిల- పిల- పిలా
నీ ఊహల- పల్లకిలో ఊగనా!
పిల్లన గ్రోవి మోగించనా! ఈనాడు ఇకపైనా! ...॥కల॥

...కవితా రచన
యల్:సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: పంచమి తె.3.21; స్వాతి రా.11.27; తె.వ.5.21ల

మంగళవారం 06-03-2018

a **మేషం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించ వలసివస్తుంది. భాగ స్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రము ఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. b **వృషభం** :రావల సిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచన లుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. C **మిథునం** : కోర్టు వ్యవహారాలు, స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. d **కర్కాటకం** : స్త్రీలకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత అవసరం. సోదరీ సోదరుల మధ్య అవగాహన కుదురుతుంది. బంధువుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. e **సింహం** : బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొంటారు. ఎదుటి వారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. f **కన్య** : ని టు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. g **తుల** : మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొం టారు. h **వృశ్చికం** : స్త్రీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. ఏజెంట్లకు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తిఉండదు. i **ధనుస్సు** : పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. బంధు మిత్రులతో సఖ్యత నెలకొంటుంది. సోదరీ, సోదరులతో ఏకీభవించలేకపోతారు. j **మకరం** :రాజకీయ నాయకులు సభలు, సమావేశాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. మీ సంతానం విద్య, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. వృత్తి, వ్యాపార రంగాల వారికి సదవ కాశాలు లభిస్తాయి. k **కుంభం** : ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. వాతా ఎమవరణంలో మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది. వ్యవ సాయ, తోటల రంగాల వారికి వాతావరణం అనుకూలిస్తుంది. L **మీనం** :వ్యాపారాభి వృద్ధికి అహ ర్నిలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహించండి. అర్ధాంతరంగా నిలిపి వేసిన పునఃప్రారంభమవుతాయి. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి.

# రెండవ విడత పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: మార్చి 11వతేదీ ఆదివారం నిర్వహించనున్న రెండవ విడత పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ ఇమ్యూనైజేషన్ డే పల్స్ పోలియో కార్యక్రమాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా రెండవ విడత పల్స్ పోలియోచుక్కలను వేసే విధంగా చూడాలని, అన్ని గ్రామాలలోను విలేజ్ అసిస్టెంట్‌లు టామ్‌టామ్‌ల ద్వారా ప్రచారం చేయాల్సిందిగా, ఎంపిడివోలు సంబంధిత వైద్యాధి కారులతో కలిసి మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని పెట్టే విధంగా చూడాలని జిల్లా పరిషత్ సిఇవోను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ అధికారులు సిడిపివోలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు 11వతేదీతో పాటుగా 12,13,14 తేదీలలో ఇంటింటికి సర్వే చేసి ప్రతి చిన్నారికి చుక్కలు వేసే విధంగా చూడాలన్నారు. అన్ని రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్, సంతలలో పల్స్‌పోలియో టీమ్‌లను పెట్టాలని, ఈనెల 8వతేదీ నుండి 14వతేదీ వరకు విద్యుత్‌కు అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టాల్సిందిగా ఎపి ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రమేష్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ, గిరిజన, పట్టణ మురికివాడలు, జివియంసిపరిధిలో మొత్తం 4,55,184 మంది చిన్నారులున్నట్లు తెలిపారు. మొత్తం 3,786 పల్స్‌పోలియో బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, జెసి-2 డా.శిరి, జయప్రకాష్ నారాయణ, లింగేశ్వరరెడ్డి, కృష్ణకుమారి, చిన్మయ్యదేవి, జివియంసి, డిఆర్‌డిఎ తదితర అధికారులు పాల్గొన్నారు.

# దంత సంరక్షణకు జాగ్రత్తలు అవసరం

విశాఖపట్నం: దంతక్షయం నుండి మనకి మనమే రక్షించుకోవాడానికి చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవాలని బీజేపీ నగర ఉపాధ్యక్షుడు శ్యామలదీపికా విద్యార్థులకు సూచించారు. గీతం డెంటిల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శంకరమఠం మధురానగర్ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు దంతపరీక్షలు నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి విద్యార్థులతో మాట్లాడారు. కన్జర్వేటీవ్ డెంటిస్ట్రీ, ఎండోనిటిక్స్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. ముందుగానే డాక్టర్లను సంప్రదించి వ్యాధికి తగిన మందులు వాడటం వలన పళ్లను రక్షించుకోగలమని అన్నారు. అనంతరం వైద్యులు పిల్లలకు దంతపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతం డెంటిల్ కాలేజీ అండ్ హాస్పిటల్ డాక్టర్లు ఎం.జ్యోతి, శిరిషా, మోహన్, శ్రీనివాస్, లక్ష్మణ్‌వర్మ, రవికుమార్, రూపేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి కృషి : మంత్రి శిద్దా

దర్శి : రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు కృషి చేస్తున్నారని అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవ రావు అన్నారు. మండలంలోని మోటుపల్లిలో జరిగిన దళిత తేజం- చంద్రన్న ముందడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లా డారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలవుతున్నాయని తెలిపారు. దర్శి నియోజక వర్గాన్ని ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. రూ.25 కోట్లతో దర్శిలో అంతర్జాతీయ చోదక పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రూ.1,850 కోట్లతో అభి వృద్ధి పనులు చేపట్టినట్లు వివరిం చారు. దర్శి నుంచి మోటుపల్లికి రూ.3 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మించే దుకు చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. తదుపరి మోటు పల్లిలో రూ.3.50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. రూ.7 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తల పెట్టిన సీసీ రోడ్డు, మురుగు కాలువ లకు భూమి పూజ చేశారు. తిమ్మాయ పాలెం, మోటుపల్లి గ్రామాల్లోని 20 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు నివేశన పట్టాలు, 56 మంది లబ్ధిదారులకు రూ.27,82,844 విలువైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన వంద మంది వైకాపా కార్యకర్తలు మంత్రి సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు.నారపుశెట్టి పాపారావు, సూరే చినసుబ్బారావు, ఎంపీపీ పూసల సంజీవయ్య, నాయకులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# యలమంచిలో తాగునీటి ఇక్కట్లు

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో తాగునీటి కుళాయిల నుంచి చుక్కనీరు రాల్చకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి ప్రారంభంలోనే ప్రజలకు తాగునీటి ఇక్కట్లు ప్రారంభమయ్యాయి. ఎస్.రాయవరం మండలం సోముదేవపల్లి సమీపంలోని వరహానది నుంచి సుమారు 14కిలో మీటర్ల మేర పైపులైన్ ద్వారా యలమంచిలి మున్సిపాలిటీకి తాగునీరు సరఫరా అవుతుంటుంది. యలమంచిలి తాగునీటిని సరఫరా చేసే పైపులైన్ మరమ్మత్తులకు గురవ్వడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. బస్టాండ్ సమీపంలో తాగునీటి కుళాయిలు నుంచి చుక్కనీరు రాల్చకపోవడంతో సమీపంలోని చేతి బోరను ఆశ్రయించారు. మున్సిపాలిటీలో వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీరు సరఫరా చేసినప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురికావల్సి వస్తుంది.

పట్టణంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ల వద్ద ప్రజలు బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో పరిస్థితి కాస్త మెరుగ్గా ఉన్నప్పటికీ మున్సిపాలిటీలోని తాగునీటి పథకాల నిర్వహణలో లోపాల కారణంగా ప్రతీ సారి తాగునీటి కుళాయిలు మొరాయిస్తుండటం ఆనవాయితీగా మారుతోంది. తాగునీటి పథకాలు పాడవుతున్నా సరే ముందస్తు చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు ప్రజలు నుంచి వినిపిస్తున్నాయి. మున్సిపల్ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటి ఇబ్బందులు నుంచి గట్టెక్కించేందుకైనా ప్రజాప్రతినిధులు మెగా తాగునీటి ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు సత్వరం కృషి చేయాలని లేకుంటే రానున్న వేసవి రోజుల్లో తాగునీటి కోసం ఇబ్బందులు తప్పెట్లు లేవని మున్సిపల్‌వాసులు ఆందోళన చెందుతున్నారు.

# 'మీకోసం' అర్జీలను వేగంగా పరిష్కరించాలి

## ఆర్డీవో సూర్యారావు



మీ కోసంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో

నర్సీపట్నం : మీకోసం కార్యక్రమంలో దాఖలైన అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆర్డీవో కె.సూర్యారావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. మాకవరపాలెం మండలం పాపయ్యపాలెం గ్రామానికి చెందిన చౌకధరల దుకాణం డీలరు పోస్టును విభిన్న ప్రతిభావంతుల కు కేటాయించవలసిందిగా కోరుతూ గ్రామానికి చెందిన వికలాంగులు విన్నవించుకున్నారు. డీలరు పోస్టును షెడ్యూల్డ్ తెగలకు కేటాయించినప్పటికీ సదరు దుకాణ పరిధిలో ఎస్సీ వారు ఎవరూ లేరని తెలియజేస్తూ వై.బాలరాజు తదితరులు దరఖాస్తు చేసుకున్నారు. నిబంధనలను పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆర్టీవో హామీ ఇచ్చారు. ప్రభుత్వం వారు మంజూరు చేసిన ఇంటివద్ద మరుగు దొడ్డి నిర్మించుకుంటూ ఉంటే కొందరు అడ్డు పెడుతున్నారని మాకవరపాలెం గ్రామానికి చెందిన పోసుమంచి నాగమణి ఫిర్యాదు చేయగా తక్షణం చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను ఆదేశించారు. గొలుగొండ మండలం మంగలపాలెం శివారు పెసరాడ గ్రామానికి చెందిన గిరిజనులు తాము ఎంతో కాలంగా సాగుచేసుకుంటున్న భూములకు డిఫారం పట్టా లను మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా భూ సమస్యలు, వారసత్వ కుటుంబ భూముల సమస్యలపై పలువురు దరఖాస్తులు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి వి.ప్రకాశ రావు, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, తహసీల్దార్లు వి.వి.రమణ, కనకారావు, అంబేద్కర్ పాల్గొన్నారు.

# జివో 60 ప్రకారం వేతనాలివ్వాలి

కొయ్యూరు : ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న ఆరోగ్య వాలంటీర్లకు జిఒ నెంబరు 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని మండల ఆరోగ్య వాలంటీర్ల సంక్షేమ సంఘం నాయకుడు నర్సి కిరణ్ డిమాండ్ చేశారు. జివో ప్రకారం అన్ని చోట్ల రూ.17వేల వేతనాన్ని ఇస్తున్నా తమకు మాత్రం రూ.6వేలు ఇస్తున్నారని వాపోయారు. రాజేంద్రపాలెం అల్లూరి స్మారక మందిరం వద్ద చింతపల్లి, గూడెం, కొయ్యూరు ఆరోగ్య వాలంటీర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకపోగా అరకొరగా ఇచ్చే వేతనాలను ఐదు నెలలుగా అందజేయలేదన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామన్నారు. వలంటీర్లకు మద్దతుగా హాజరైన గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు గోకిరి చిన్నారావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.సూరిబాబు, సిఐటియు నేత అప్పలనాయుడు వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. గూడెం మండలానికి చెందిన ఎస్.వెంకటేశ్వరరావు స్థానిక వాలంటీర్లు ఉన్నారు.

# 26న సీతారాముల కల్యాణం

రావికమతం : ఈ నెల 26న రావికమతంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండరామ ఆలయంలో సీతారాముల కల్యాణం జరగనుందనిన రామసేన కమిటీ ప్రతినిధి గొర్లె నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వివాహ తంతులో ముఖ్యమైన ఘట్టం తలంబ్రాలు బియ్యం సిద్ధం చేసుకోవాలని సభ్యులు ఊరంతా ప్రచారం చేస్తున్నామన్నారు. ద్రోపరయుగంలో అనాటి ప్రజలు పవిత్రంగా ధాన్యాన్ని మరపట్టకుండా చేతులతో పలిచి సిద్ధం చేసిన బియ్యాన్ని తలంబ్రాలుగా ఉపయోగించేవారని, ఆ ఆచారాన్ని కలియుగంలో కొనసాగించాలన్న లక్ష్యంతో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్త్రీలు అందరూ ముందుగా సిద్ధం చేసుకున్న ధాన్యాన్ని వలిచి బియ్యంగా చేసి ఆలయానికి తీసుకురావాలని కోరారు.

# విద్యార్థులకు నెలకు రూ.1200

రోలుగుంట : ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి, బీమా యోజన, చంద్రన్న బీమా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న పిల్లలకు ఏడాదికి రూ.1200 అందిస్తున్నామని సంబంధిత దరఖాస్తులు నేరుగా వెలుగు కార్యాలయానికి అందజేయాలి తప్ప బయట ఇంటన్నెట్ సెంటర్లలో గానీ, మీ సేవా కేంద్రాల్లో గానీ అందజేయవద్దని వెలుగు ఏపిఎం లక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంతకం చేయించి నేరుగా ఈ నెల 15వ తేదీ లోగా అందజేయాలని కోరారు.

# చంద్రన్నభీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం : స్థానిక 17 వవార్డు లో మృతి చెందిన భార్యా భర్తలు ఎర్నింటి అచ్చిబాబు,ఎర్నింటి కన్నతల్లి కుటుంబ సభ్యులకు చంద్రన్నభీమా పరిహారం క్రింద ఒక్కరికి ముప్పయి వెల రూపాయలు చొప్పున భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూక రాజు సోమవారం పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కనకల అప్పలనాయుడు, ఎస్. జోగారావు, కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాస రావు, మొకర నరసింగ్, దాసరి వెంకటేష్ భీమా మిత్ర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా నిర్వహిస్తున్న బ్లాక్ ఆయిల్ పై పోలీసులు దాడి

భీమునిపట్నం : అక్రమంగా నిర్వహిస్తున్న బ్లాక్ ఆయిల్ కేంద్రంపై పోలీసులు దాడి చేసిన సంఘటన మండలం లోని దాకమర్రి పంచాయతీ అల్లుపేట లో జరిగింది. భీమిలి ఎస్. ఐ పి.శ్రీనివాసరావు ఇచ్చిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా డెంకాడ మండలం జొన్నాడ గ్రామానికి చెందిన సువ్వాడ సాయి కుమార్, అల్లుపేట గ్రామానికి చెందిన అల్లు రాములప్పుడు లు కలిసి అదే గ్రామానికి చెందిన అల్లు అప్పన్న స్థలం ను అద్దె కు తీసుకుని ఈ అక్రమ బ్లాక్ ఆయిల్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న తను తన సిబ్బందితో వచ్చి దాడిచేసినట్లు చెప్పారు. అక్రమ బ్లాక్ ఆయిల్ నిర్వహిస్తున్న సాయి కుమార్ ను,అల్లు రాములప్పుడు లను అదుపు లోకి తీసుకుని కేసు నమోదు చేసి నిఘా,పౌర సరఫరాల శాఖ కు అప్పగించినట్లు ఎస్ఐ చెప్పారు.

# గర్భిణీలకు సీమంతాలు



గర్భిణీలకు సీమంతాలు చేస్తున్న ఎంపిపి

నర్సీపట్నం : చంద్రన్న ముందడుగు, దళిత తేజం కార్యక్రమంలో భాగంగా సోమవారం నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామంలో గర్భిణీలకు సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళిత సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు దళిత వాడల్లో తిరిగి వారి సదకబాధలను అడిగి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ అధ్యక్షులు శ్రీరంగస్వామి, కోడి జ్యోతి, బోళెం వెంకునాయుడు, పోలుపర్తి వెంకునాయుడు, సీనియర్ నాయకులు పోలుపర్తి తాతీలు, కోడి శ్రీనివాసు, దళిత నాయకులు చెక్క పైడిరాజు, కొత్తపల్లి రమణ, గడమాల నూకారాజు పాల్గొన్నారు.

## ఇసుక త్రవ్వకాలలో
# ప్రమాణాలు పాటించాలి

## ఆర్డీవో సూర్యారావు

నర్సీపట్నం : నదులు, రిజర్వాయర్లలో సూచించిన ప్రమాణాలు పాటిస్తూ ఇసుక త్రవ్వకాలు జరిగేలా చూడాలని రెవిన్యూ డివిజనల్ అధికారి కె. సూర్యారావు అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈ విషయమై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా కేటాయిస్తున్నది అయితే దీనిమూలంగా పర్యావరణానికి ఎటు వంటి హానీ జరుగ రాదన్నారు. ప్రజలకు, నిర్మాణ శాఖలకు ఇసుకను కేటాయించే సమయంలోనే ఏ ప్రాంతంలో ఏ మేరకు ఇసుక తవ్వలనేది నిర్ణయించాలన్నారు. ప్రకఅతి సిద్ధంగా ఏర్పడిన ఇసుక దిబ్బలను తవ్వి ఇసుకను తీసుకెళ్లి నట్లయితే నదీ గర్భం, జలాశయంలో పేరుకుపోయిన ఇసుక తొలగింపబడుతుందన్నారు. అయితే లోతు తక్కువగా ఉన్న చోట్ల తీర ప్రాంతాలలోని ఇసుకను తవ్వితే భూగర్భ జలాలు క్షీణిస్తాయని నదుల, జలాశయ మధ్య ప్రాంతం పూడుకుపోయి పర్యావరణానికి విఘాతం కలుగుతోందన్నారు. దీనిమూలంగా ముంపు ప్రమాదం కూడా పెరుగుతుందన్నారు. వంతెనలు, కరకట్టలు సమీప ప్రాంతంలో ఇసుక తవ్వకాలకు అనుమతి ఉండదన్నారు. దీనిపట్ల ప్రజలందరికీ అవగాహన కలిగించాల్సి ఉందన్నారు. ఏయే ప్రాంతాల్లో ఇసుక నిల్వలు ఉన్నాయి ఈ సమావేశంలో కార్యాలయ పరిపాలనాధికారి వి. ప్రకాశరావు, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, తహసీల్దార్లు వివి. రమణ, కనకారావు, అంబేద్కర్, ఎంపీడీవో సువర్ణరాజు, తాండవ డివిజనల్ ఇంజనీర్ రాజేంద్రకుమార్, ఏ.ఈ. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగే మహిళా దినోత్సవం కార్యక్రమానికి
# లోగో ఆవిష్కరణ



విశాఖపట్నం: మా సంస్కృతి కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 8న ఢిల్లీలో జరిగే మహిళా దినోత్సవ కార్యక్రమం లోగోను మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆవిష్కరించారు. సీతమ్మ ధారలోని సంస్థ కార్యాలయంలో సోమ వారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మా సంస్కృతి కళాపరిషత్ అధ్యక్షురాలు లక్ష్మిభార్గవి మాట్లాడుతూ ఢిల్లీలోని భవన్‌లో ఈనెల 8వతేదీన మా సంస్కృతి కళాపరిషత్, ఢిల్లీ తెలుగు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేన్ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మహిళలు అత్యంత శక్తివంతంగా, ఎప్పుడూ విశ్వాసం కోల్పోకుండా వుండాలని కోరారు.మహిళలు చైతన్యవంతులై, వారు ఉన్నత శిఖరాలు అధిరోహిం చడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## అక్రమాస్తుల కేసులో ముద్దాయికి
# 3 సం॥రాలు జైలుశిక్ష, రూ.50వేలు జరిమానా



మబగాపు గాంధీకృష్ణ

విజయనగరం : శ్రీకాకుళం జిల్లా, రాజాం కమర్షియల్ టాక్స్ ఆఫీసు నందు జూనియర్ సహాయకునిగా పనిచేసిన మబగాపు గాంధీకృష్ణపై మార్చి 20, 2006న ఆదాయానికి మించిన ఆస్తులున్నట్లుగా గుర్తించి విజయనగరం అవినీతి నిరోధకశాఖ అధికారులు కేసు నమోదు చేసి, కేసు విచారణ అనంతరం, విశాఖపట్నం అవినీతి నిరోధకశాఖ కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో విచారణ పూర్తి అయిన అనంతరం, మబగాపు గాంధీకృష్ణపై ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13(2)తో పాటుగా 13(1) (ఇ) క్రింద నేరం రుజువైనందున, విశాఖపట్నం అవినీతి నిరోధక శాఖ కోర్టు జడ్జి జి.జ్ఞాన సువర్ణరాజు ముద్దాయి మబగాపు గాంధీ . కృష్ణకి సిఆర్‌పిసి సెక్షన్ 248 (2) ప్రకారం 3 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు రూ.50 వేలు జరిమానా విధిస్తూ మార్చి 5, 2018 సోమవారం తీర్పునిచ్చారు.

ఈ కేసులో అవినీతి నిరోధక శాఖ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బి.వి.ఎ.నర సింహమూర్తి వ్యవహరించారు.

శిక్ష పడిన ముద్దాయి మబగాపు గాంధీకృష్ణ ప్రస్తుతం నరసన్నపేట స్టేట్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫీసు నందు జూనియర్ సహాయకునిగా పనిచేస్తున్నారు.

# మోటార్ సైకిళ్లు వేలం

సబ్బవరం: మండల కేంద్రంలోని ప్రొహిబిషన్‌కు ఎక్సైజ్ సబ్బవరం స్టేషన్‌లో ఈనెల 12న ఉదయం 10 గంటలకు హీరో హోండా బైక్ (ఏపి 31ఏఎఫ్‌టి/ఆర్ 1063) వేలం వేయబడునని ప్రొహిబిషన్‌కు ఎక్సైజ్ స్టేషన్ సిఐ బి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ బహిరంగ వేలం గాజువాక ప్రొహిబిషన్‌కు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నిర్ణయించు ప్రభుత్వ నిర్ధారిత ప్రారంభ ధర రూ.31వేలు ధరావత్తు సొమ్ము 6.200 నుండి పాట మొదలవుతుందని అన్నారు. కావున వాహనమును ఈనెల 12న ఉదయం 10 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సబ్బవరం నందు వేలం వేయబడును. ఈ అవకాశాన్ని వేలం పాటదారులు వినియోగించుకోవాలని కోరారు. ఏమైన సందేహాలు వున్న యెడల సబ్బవరం ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

## నేడు ఎరుకునాయుడుపాలెం
# చింతాలమ్మ తల్లి పండగ

సబ్బవరం: మండలంలోని అసకపల్లి పంచాయితీలోని ఎరుకునాయుడు పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ చింతాలమ్మ తల్లి పండగ అనుపు మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు సోమవారం విలేకర్లకు తెలిపారు. మంగళవారం ఉదయం ఆరు గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అబిషేకాలు నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు అనుపు మహోత్సవం జరుగును. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును. అమ్మవారిని దర్శించుకొనేందుకు వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గుడివద్ద ఆలయ కమిటీ వారు ఆధ్వర్యంలో మజ్జిగ, వాటర్‌ప్యాకెట్లు, ప్రసాదాలు వితరణ చేస్తున్నామని అన్నారు. కావున భక్తులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

## విశాఖలో ఆస్ట్రేలియా రొటేరియన్ల పర్యటన

విశాఖపట్నం: ఆస్ట్రేలియా పెర్త్ నుండి విశాఖకు వచ్చిన రొటేరియన్లు ఈనెల 14వరకు విశాఖలో పర్యటిస్తారని రోటరీపాస్ట్ గవర్నర్ డి.వరదారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ అంశాలపై పర్యటించనున్న రొటేరియన్లు ఈనెల 11న జరగనున్న పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో కూడా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కొనసాగించడం ద్వారా పోలియోరహిత ప్రపంచంగా వుండాలన్నదే ఆశయమన్నారు. గత ఐదేళ్లుగా భారతదేశం పోలియో రహిత దేశంగా వుందని వరదారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కళాజాత కార్యక్రమం

భీమునిపట్నం : తగరపువలసలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో స్థానిక భీమిలి రోడ్ బస్టాండ్ వద్ద కళాప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన లో పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ బ్యాగ్ నిషేధం,గుడ్డ సంచులు వాడకం, చెట్ల పెంపకం తదితర అంశాలపై వై.వెంకటేశ్వరరావు కళాబృందం వీధి నాటిక జానపద నృత్యాలు తో కళాప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడడం వలన భూమిలో కరగక పోవడం వలన భూసారం దెబ్బ తిని భూగర్భ జలాలు భూమిలో ఇంకిపోతున్నాయనీ తెలిపారు. వాటికి బదులు గుడ్డ సంచులు వాడాలని తెలిపారు.

### బడి ఈడు పిల్లలు స్కూల్‌కు వచ్చేలా కృషి చేయాలి

కొయ్యూరు : విద్యార్థుల తల్లిదండ్రులు మీమీ గ్రామాల్లో బడి ఈడు పిల్లలను బడిలో చేర్చేలా కృషి చేయాలని మంప హెచ్‌ఎం ఎన్.నర్సింగరావు కోరారు. సోమవారం మంప హాస్టల్‌లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశమయ్యారు.

బడి ఈడు పిల్లలు ఎక్కడైనా కనిపిస్తే తమ తమకు సమాచారం అందించాలని కోరారు. వేసవి కాలంలో కూడా విద్యార్థులు ఇళ్లకు వెళ్లకుండా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. చదువుతో పాటు ఆటపాటలు నేర్పిస్తామన్నారు.

# స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల స్వీకరణ

నాతవరం : విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని వెలుగు ఏపిఎం పట్నాల మంగ తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండ లంలో చంద్రన్న బీమాలో నమోదైన తల్లి దండ్రులు తమ పిల్లలకు స్కాలర్‌షిప్ కోసం వెంటనే దరఖాస్తు చేయాలన్నారు. గ్రామాల్లో వెలుగు సిబ్బందికి విద్యార్థుల సమాచారం ఇవ్వాలని కోరారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసి వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.No.842 OF 2012**

**Between:**
**IDBI Bank, rep.by its manager,**
**Retail assets centre,**
**Visakhapatnam ...Plaintiff**
**And:**
**Sri Vamalapalli Ravi Sankar ...Defendant**
**To**
**Defendant**
**Sri Vamalapalli Ravi Sankar,**
**S/o.V.Narsing Rao,**
**D.No.43-11/29/6, Satya residency,**
**Subbalakshmi nagar, Visakhapatnam.**

Take notice that the above suit is filed for the recovery of loan amount of Rs.4,30,912/- subsequent interests, costs and other reliefs. The above mentioned defendant is therefore, hereby directed to appear before this Honourable Court either in person or through an Advocate or duly authorised agent, in support of defence to show on **20-03-2018, at 10.30 A.M.** as to why reliefs prayed for should not be granted.

Take notice that in case of default, the application will be heard and determined in your absence.

**S.S.SARMA,**
**Advocate,**
**11-7-16,**
**Lodge Viswa Bhavan Complex,**
**Visakhapatnam-20.**
**Cell No: 9849116584**

**Before the District Consumer Forum-II at Visakhapatnam.**
**CC 300/2017**

**Between:-**
**Mamidi Tata Rao ...Complainant**
**And**
**M/s. Sri Vijaya Bhoomi Real Estate Developers & Constructions ...Opp.Party**

**NOTICE**

**Opp.Party**
**M/s. Sri Vijaya Bhoomi Real Estate**
**Developers & Constructions (P)Ltd**
**represented by its Proprietor**
**D.No.1-113-6/1/2, LIG-53,**
**Sector-8, MVP Colony, Visakhapatnam.**

పైనెంబరు కేసును, మీకు Plot నిమిత్తం కట్టిన సొమ్ము రూ.2,23,110/-లు మరియు రూ.50,000/-లు Mental agony నిమిత్తం వసూలు నిమిత్తం పై కేసు దాఖలు చేయ్యగా సదరు కేసు నందు మీకు Regd Post ద్వారా నోటీసులు పంపిననూ, మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే 19-03-2018దీకి** వాయిదా అయి ఉన్నది. కావున, **తే 19-03-2018దీన ఉ॥11.00లకు** పైకోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించడమగును.

**(By Court Order)**

**V.SRINIVASA RAO,** B.Com, LLB
**Advocate**
**#17-1-14, Flat No.402,**
**Srinivasa Chambers,**
**Opp.KGH,**
**Visakhapatnam.**
**Cell: 9963597134**

# జయకుమార్‌కు ఆలమూరు బార్ అసోసియేషన్ సంతాపం



ఆలమూరు : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తపేట బార్ అసోసియేషన్ సభ్యులు కోరం జయకుమార్‌కు ఆలమూరు బార్ అసోసియేషన్ తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో సోమవారం అసోసియేషన్ కార్యదర్శి ఎస్. ఆదినారాయణమూర్తి ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జయకుమార్ ఆకస్మిక మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి తీవ్ర సంతాపం ప్రకటించి, ఆయన కుటుంబీకులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వి.రాధాకృష్ణ, అంగర బిందుమాధవరావు, సలాది సత్యనారాయణ మూర్తి, కె.రాజారత్నం, గుణ్ణం వీరవెంకట సత్య నారాయణమూర్తి, కె.భీమశంకరం, కె.ఎమ్.కృష్ణ బాబుతో పాటు పలువరు న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆలమూరు మండల ఎస్.సి. నాయకులు పలువురు ఇటీల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జిల్లా ఎస్.సి.సెల్ అధ్యక్షులు కోరం జయకుమార్ స్వగ్రామం పలివెల వెళ్లి ఆయన మృత దేహానికి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేసారు. జయకుమర్‌కు నివాళులు అర్పించిన వారిలో మండల ఎస్.సి. నాయకులు దడాల చంద్రరావు, నాతి లక్ష్మణ రావు, అనుకుల సుదర్శన్, రమణ, న్యాయవాది కె.సునీల్ కుమార్ తదితరులు వున్నారు



బీమిలి 16 వార్డు తోటవీదిలో 19 లక్షలతో కాలువలు రోడ్ ల అభివృద్ధి పనులకు కొరకు శంకు సాపన చేసిన బీమిలి నియొజక వర్గ ఇన్ చార్జ్.చిక్కాల విజయబాబు. ఈ కార్యక్రమంలొ బీమిలి టి డి పి డివిజన్. నాయకులు. గంటా నూకరాజు పి.యోగి వి.కొదండ నర్సింగరావు. మాజీ కౌన్సిలర్. చురకల రమణ గిడితూరి శీనివాసరావు జి పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



అమలాపురం : స్థానిక ప్రెస్‌క్లబ్ భవనంలో ఎన్నికల అధికారి ఎంఎన్‌వి ప్రసాద్ ఆధ్వర్యంలో అమలాపురం ప్రెస్‌క్లబ్ నూతన వర్గం ఎన్నిక జరిగింది.

అధ్యక్షులుగా ఉండ్రు కృష్ణప్రసాద్, కార్యదర్శిగా నిమ్మకాయల సతీష్‌బాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కానుబోయిన దుర్గాప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా మద్దింశెట్టి త్రిమూర్తులు, కోశాధికారి ఎంవి అబ్బాస్, కార్యవర్గ సభ్యులుగా గారపాటి పండుబాబు, రంబాల నాగ సత్యనారాయణ, కడలి సాయిబాబా, అరిగెల వసంత్, కడలి పల్లపరాజు, ఆకుల రవితేజలు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గానికి సీనియర్ పాత్రికేయులు మండేల నాగ వెంకట ప్రసాద్(బాబి), ఆచంట్ వెంకట్, కొర్లపాటి ప్రదీప్, కొండేపూడి సత్యనారాయణ, టికె విశ్వ నాథ్, సుంకర ప్రసాద్‌లతోపాటు సమయ మంతుల హరిబాబు, జివిఆర్ మూర్తి, కుడుపూడి సుబ్బారావు, చొల్లంగి సత్యప్రసాద్, బొంతు నరేష్, శ్రీనివాస్, వి.నాగు, తదితరులు అభినందించారు.

# పలు చోరీల్లో ఇద్దరు నిందుతులు అరెస్ట్



రావులపాలెం : జల్సాలకు విలాసవంతమైన జీవితం గడపడానికి దొంగతనాలే సులువైన మార్గంగా ఎంచుకొని పలు చోరీలకు పాల్పడుతూ నేరస్తులుగా తయారవుతున్నారని సిఐ బొక్కా పెద్దిరాజు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషనులో సిఐ బొక్కా పెద్దిరాజు, ఎస్సై సిహెచ్ విద్యాసాగర్‌లు సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ బొక్కా పెద్దిరాజు మాట్లాడుతూ డిఎస్‌పి ఎల్.వి. ప్రసన్నకుమార్ పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు రావులపాలెం ఎస్సై, తోటి సిబ్బందిని అప్రమత్తం చేసి చోరీలు జరగకుండా ఉండేందుకు పలు చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. మండల పరిధి ఊబలంక సాయిబాబా గుడి వద్ద ఆదివారం పోలీసులు తనిఖీల్లో భాగంగా మోటారు బైక్‌పై వెళుతున్న వ్యక్తులను ఆపి విచారించగా ఇటీవల జరిగిన పలు చోరీల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరు కె. గంగవరం మండలం, తామరపల్లికి చెందిన రేవు శ్రీనివాస్, స్థానిక శ్రీనివాస నగర్‌కు చెందిన కంబాల సత్యనారాయణ చెడు వ్యసనాలకు బానిసై ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. వీరి వద్ద నుండి సుమారు 3 లక్షలు విలువ గల 4 సెల్‌ఫోన్లు, 5 మోటార్లు సైకిళ్ళు, 2 గ్యాస్ సిలెండర్లు దొంగిలించినట్లు తెలిపారని, వీటిని స్వాధీనం చేసుకొని సోమవారం కోర్టులో హాజరుపర్చనున్నట్లు సిఐ తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకున్న ఎస్సై సిహెచ్ విద్యాసాగర్, హెచ్‌సిలు కె. శ్రీనివాస్, అమ్మిరాజు, కానిస్టేబుల్ రమేష్‌లను ఆయన అభినందించారు.

# యానాంలో పెట్రోలు, డీజల్ కొరత

యానాం : యానాంలోని వివిధ పెట్రోల్ బంక్‌లలో పెట్రోలు, డీజల్ కొరతవలన విని యోగదారులు తీవ్ర ఇక్కట్లుకు గురవుతున్నారు. ఈ నెల 1వ తేదీ నుండి వివిధ పెట్రోల్ బంక్‌లకు ఆయిల్ కార్పొరేషన్ నుండి పెట్రోల్, డీజల్ విడుదలలో ఆక్షంలు విధించడంతో తీవ్ర కొరత ఏర్పడింది.

నెలకు ఒక లోడు ఇవ్వడం వలన పెట్రోల్ బంక్‌లలో ఆయిల్ అమ్మకాలకు తీవ్ర కొరత ఏర్పడటంతో వినియోగదారులు పెట్రోల్ యాజమాన్యంతో వాగ్వాదానికి దిగు తున్నారు. దీంతో వినియోగదారులు స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంవద్ద వాహనాలు నిలిపివేసి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పరిపాలనాధికారి దువులూరి సుబ్రమణ్యేశ్వరరావు సంబంధిత ఆయిల్ కార్పొ రేషన్ అధికారులతో మాట్లాడి ఆయిల్ కొరత లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి వారు అనుకూలంగా స్పందించారని ఆందోళన కారులకు తెలిపారు. పరిపాలనాధికారి అధికారు లతో మాట్లాడంతో అందోళనకారులు ఆందోళన విరమించారు.

# 17 నుండి నూకాలమ్మ జాతర

పెద్దాపురం : కాంద్రకోట నూకాలమ్మ జాతర మహోత్సవాలు ఈ నెల 17 నుండి ప్రారంభమై 42 రోజులపాటు జరుగునని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఎలిశెట్టి నాగలక్ష్మి, ఇ.ఒ. పులినారాయణమూర్తి తెలిపారు. ఈ జాతరకు సంబంధించి ఆదివారం 'రాట'తో ఏర్పాట్లు ప్రారంభించామని ఇప్పటికే అమ్మవారి గరగలు గ్రామాలలో విస్తృతంగా సంచరిస్తున్నాయని ఇఒ తెలిపారు. వేసవిలో ఈ జాతర జరుగుచున్నందున యాత్రికులకు నీడను ఇచ్చేవిధంగా పందిళ్ళు విశ్రాంతికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎలిశెట్టి నాని, సర్పంచి కుంచే గాంధీ, ఉపసర్పంచ్ చక్రప్రకాష్, గవరసాన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది సంబరాలు ప్రారంభం

పెద్దాపురం : ఉగాది సంబరాలలో భాగంగా జి.రాగం పేట గ్రామంలో సంపూర్ణ స్వచ్ఛంద సేవాసంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ నెల 18న ఉగాది రోజున బాలబాలికలకు ఆటలపోటీలు, మ్యూజికల్ చైర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు వివేకానందుని జయంతి సందర్భంగా బహుమతులు ప్రధానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ దుర్గ, శ్రీనివాసరావు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై ప్రసవించిన మహిళ

అన్నవరం : తూ.గో.జిల్లా స్థానిక అన్నవరం పాత బస్ స్టాప్ వద్ద సీతారామపురం గ్రామానికి చెందిన ఎమ్.పెద్దాపురం వయస్సు 25సంవత్సరాల మహిళ బిడ్డను నడిరోడ్డుపై ప్రసవించింది. వివరాలలోకి వెళితే ఆ యువతి పురిటి నెప్పులతో తుని ఏరియా ఆసుపత్రికి వెళుతుండగా అన్నవరం వచ్చే సరికి మరింతగా నెప్పులు వస్తుండడంతో అనుమానం వచ్చిన తోటి మహిళ అక్కడే ఆపింది. మనకు ఎందుకు వచ్చిన తలనెప్పి అనుకున్నాడేమో ఆటో డ్రైవర్ తుర్రుమన్నాడు. మహిళ ఆటో దిగిన కొన్ని నిమిషాలకు బిడ్డను ప్రసవించింది. అయితే ఎప్పుడూ రద్దీగా ఉన్న ప్రదేశం అయినా ప్రక్కనే ఉన్న మహిళలు ఒక్కరు కూడా సాయనికి రాకపోవడం దురదృష్టకరము. తల్లి, బిడ్డను 108 వాహనములో ఎక్కించి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రోటరీ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరము

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో రోటరీ క్లబ్ ఆఫ్ అన్నవరం వారి ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరమునకు విశేషమైన స్పందన లభించింది. ఈ శిబిరమును దేవస్థానం ఆసుపత్రిలో నిర్వహించారు. ముందుగా ఈ శిబిరమును దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర ప్రారంభించారు. సుమారు 200 మంది సభ్యులు కంటి పరీక్షలు చేయించుకోగా అందులో 50 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోట్ని.ప్రసాద్, కార్యదర్శి వేణు, హరిప్రసాద్, ఘంటసాల.వెంకట్, సరమర్ల.మధుబాబు, సర్పంచి రాజాల.గంగాభవాని, న్యాయవాది రాజాల.చిట్టిబాబు, టౌన్ టిడిపి అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, మండల వైస్ ఎంపీపీ బొమ్మిడి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఫసలీ భీమా యోజనపై శిక్షణా కార్యక్రమం

ఆలమూరు :- ఈ నెల 7వతేదీ ఉదయం 11 గంటలకు తహశీల్దారు కార్యాలయంలో ప్రధాన మంత్రి ఫసలీ భీమా యోజన పథకంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని తహశీల్దార్ కె.పద్మావతి తెలియజేసారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది గ్రామ రెవిన్యూ అధికారులు ప్రైమరీ కాంట్రాక్ట్ వర్కర్సు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె అన్నారు.

# హోదా కోసం హస్తినలో 'తూర్పునాయకులు' ధర్నా




కాకినాడ : ప్రత్యేక హోదా కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు హస్తినలో ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేస్తున్న ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్, తుని ఎమ్మెల్యే దాడాశెట్టి రాజా, తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్, పెండెం దొరబాబు, తదితర నాయకులు.

# కన్నుల పండుగగా శ్రీవారి తెప్పోత్సవం



రావులపాలెం : కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి, ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నవమ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వర ప్రసాదాచార్యులు, వాడపల్లి కమల నాదాచార్యులు బ్రహ్మత్వంలో తెల్లవారు ఝాము న సుప్రభాత సేవ, సహస్రనామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవింద మాలదారులు, భక్తుల గోవింద నామస్మరణలతో వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి దర్శనార్థం కలినడకన వెళ్ళారు. సాయంత్రం గురు వందనం, పండిత సత్కారం నిర్వహించారు. రాత్రి ఆలయం వద్ద గల చెరువులో అశేష భక్తజన సందోహం నడుమ బాణాసంచా నడుమ, విద్యుద్దీప కాంతలతో, మేళ తాళాల నడుమ వైభవంగా ఉభయ దేవేరులతో శ్రీవారి తెప్పోత్సవం అత్యంత కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పడాల పెద వెంకటరెడ్డి, పడాల బాపిరెడ్డి, మేడపాటి సూర్యనారాయణ రెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, బ్రహ్మశ్రీ ఖండవల్లి రాజేశ్వరవరప్రసాదాచార్యులు, అప్పన గంగాధర రావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చైల్డ్‌లైన్ సంతకాల సేకరణ

యానాం : ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లలను చదివించండంటూ చైల్డ్‌లైన్ సంస్థ ప్రజల నుండి సంతకాల సేకరణ చేపట్టారు. సమాజంలో ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తు తెలియనివారికి అవగాహన కల్పించేందుకు ఈ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. గత రెండు నెలలుగా నియోజకవర్గంలోని అన్ని గ్రామలలో ప్రజలకు ఈ కార్యక్రమం నిర్వహించడంతోపాటు ఇంటింట ప్రచారం చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆదేశాల నేపథ్యంలో స్త్రీ మరియు శిశు సంక్షేమశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ, చైల్డ్‌లైన్ సంస్థలు ఈ సంతకాల కార్యక్రమానికి ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. సంతకాలు చేసేవారికి స్త్రీ ప్రముఖ్యత కరపత్రాలద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారి చింతా రామజోగి, బి. శ్రీనివాసురావు, ప్రియంకా, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యం చాటాలి



కాకినాడ : మహిళలంతా చైతన్యంతో ముందడుగు వేయాలని న్యాయవాది కె జ్యోతి పిలుపునిచ్చారు. కాకినాడ యూత్ హాస్టల్ లో జరిగిన మహిళా దినోత్సవ సభలో ఆమె మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళల హక్కుల కోసం సాగించిన అనేక ఉద్యమాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వచ్చిందన్నారు. మహిళలకు సమానత్వపు హక్కు, ఇతర అనేక హక్కుల సాధనలో పలువురు త్యాగాలు చేశారన్నారు. అనేక మంది స్ఫూర్తి దాతల త్యాగాలతో నేడు మహిళ కొన్ని అవకాశాలు అనుభవిస్తోందన్నారు. మహిళా యోధుల ఆశయాల సాధనలో అడుగులేయలని పిలుపునిచ్చారు.

ఐద్వా నగర కార్యదర్శి కె సుభాషిణి మాట్లాడుతూ నాడు పోరాడి సాధించిన హక్కులను నేడు కాలరాస్తున్నారన్నారు. చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో తాత్సార్యం సాగుతోందన్నారు. అశ్లీల సంస్కృతిని ప్రోత్సహిస్తూ మహిళలను ఆటబొమ్మలుగా చూస్తున్నారని వాపోయారు. అసభ్య పోకడలను అందరూ అడ్డుకోవాలన్నారు. ఐద్వా నగర అధ్యక్షురాలు బి. భవాని మాట్లాడుతూ ఐద్వా ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళా హక్కుల కోసం ఐక్యంగా ముందుకు రావాలన్నారు. ఐద్వా నేతలు సీహెచ్ వేణి, నాగమణి సహా పలువురు నేతలు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ కంప్యూటర్ విద్యను అభ్యసించాలి

– బి.ఎస్.రాధమ్మ



అమలాపురం : అమలాపురంలో బ్యాంకు వీధిలో స్మార్ట్ టెక్నాలజీస్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌ను ప్రముఖ సామాజిక వేత్త తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి బిఎస్.రాధమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాథమ్మ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా వ్యవస్థకు సాంకేతిక నైపుణ్యం జోడిస్తే మంచి ఫలితాలను సాధించవచ్చాన్నారు. ప్రతి ఒక్కరూ కంప్యూటర్ కోర్సులను కూడా నేర్చుకొని ప్రతిభావంతులు కావల్సిన అవసరం ఉందని తద్వారా ఉపాధి కల్పన సాధ్యమవుతుందన్నారు. స్మార్ట్ సంస్థ ప్రతినిధులు అత్తిలి బాలచందర్, దాసరి రవి శంకర్‌లు మాట్లాడుతూ తమ సంస్థలో జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బ్యాచ్‌కు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కలదన్నారు. దీనితోపాటు కోనసీమవాసులకు అన్ని రకాల కంప్యూటర్స్ మరియు సిసి కెమెరాలు సేల్స్ అండ్ సర్వీస్ ప్రారంభించారన్నారు. అనంతరం సామాజివేత్త రాధమ్మను సంస్థ సిబ్బంది దుశ్శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కొవ్వెల నాని, దాసరి ఆదినారాయణ, రాజులపూడి భాస్కరరావు, రాజులపూడి శ్రీనివాసరావు, కామన గంగాభవాని, కామన పద్మ కుమారి, సంస్థ సిబ్బంది మీనా నాయుడు, అయ్యగారి అమ్మిరాజు, లావణ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేడెక్కిన హోదా హక్కు



ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న ఏపీ వైకాపా ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అనుబంధ సంఘాల నాయకులు



ఢిల్లీలో నిర్వహిస్తున్న ప్రత్యేక హోదా ధర్నాలో పాల్గొనేందుకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సనపల చంద్రమౌళి ఆధ్వర్యంలో బయలుదేరిన ఉత్తర వైకాపా వివిధ వార్డుల అధ్యక్షులు


ఎంపీ విజయసాయిరెడ్డిని అదుపులోనికి తీసుకుంటున్న ఢిల్లీ పోలీసులు



ప్రత్యేక హోదా కోరుతూ ధర్నాలో పాల్గొన్న విశాఖ రూరల్ అనకాపల్లి పార్లమెంటరీ ఇన్‌ఛార్జి వరుదు కల్యాణి, ఎమ్మెల్యేలు శ్రీవాణి తదితరులు






### మొదటి పేజి తరువాయి :

యావత్ భారతావనికి వినిపించేలా వైఎస్ఆర్‌సీపీ నేతలు గళమెత్తారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటివరకు సాగించిన సుదీర్ఘగా పోరాటాన్ని గుర్తుచేసిన నేతలు.. ఇప్పటికైనా కేంద్రం స్పందించాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హోదా కోసం పార్టీ ఎంపీలు పార్లమెంటు వేదికగా పోరాడుతారని, ఈ నెల 21న కేంద్రంపై అవిశ్వాస తీర్మానాన్ని పెడతామని, అప్పటికీ కేంద్రం దిగిరాకపోతే.. తమ ఎంపీలు రాజీనామా అస్త్రాన్ని ప్రయోగిస్తారని వైఎస్ఆర్‌సీపీ నేతలు స్పష్టం చేశారు. సంసద్‌మార్గ్‌లో కొనసాగిన ధర్నాలో నాయకులు ఏమన్నారంటే..

**చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు

గవర్నర్ ప్రసంగంలో ప్రత్యేక హోదాను చేర్చడం సంతోషకరమని వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లకు చంద్రబాబు తమ దారిలోకి వచ్చినందుకు అభినందనలు అని అన్నారు. హోదా కంటే ప్యాకేజీనే ముద్దని ఇన్నాళ్లు ప్రజలను మభ్యపెట్టినందుకు ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలని ధర్మాన డిమాండ్ చేశారు. దొంగ పేర్లతో నిధులను చంద్రబాబు దోచుకుంటున్నారని, అందుకే కేంద్రాన్ని నిలదీసే ధైర్యం చేయలేకపోతున్నారని విమర్శించారు. విభజన హామీలు అమలు కావాలంటే వైఎస్ జగనే సరైన నాయకుడని, ఆయన నాయకత్వంలో హోదాను సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

**మోదీని, బాబును ప్రజలు క్షమించరు!**

వైఎస్ఆర్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి

'పార్లమెంటు సాక్షిగా ప్రత్యేక హోదా హామీ ఇచ్చారు. ఇది ఆంధ్రుల హక్కు. హోదాతోపాటు ఏపీకి అనేక హామీలిచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. కానీ చంద్రబాబు మాత్రం చాలా అమలైనట్టు చెప్తున్నారు. మోదీ, చంద్రబాబు ఏపీకి తీవ్ర అన్యాయం చేశారు. వాళ్లిద్దరినీ ఏపీ ప్రజలు క్షమించరు. హోదా కోసం పార్లమెంటులో తీవ్ర పోరాటం చేస్తాం. ఈ నెల 21న కేంద్రంపై అవిశ్వాస తీర్మానాన్ని పెడతాం. అప్పటికీ దిగిరాకపోతే ఏప్రిల్ 6న రాజీనామాలు చేస్తాం. మాకు ఏపీ ప్రయోజనాలే ముఖ్యం. ప్రజలు చంద్రబాబుకు చాలాసార్లు అవకాశం ఇచ్చారు. ఒక్కసారి జగన్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నా. కులం, మతం చూడని మహానాయకుడు వైఎస్ఆర్. తండ్రి బాటలోనే తనయుడూ నడుస్తాడనే నమ్మకం నాకుంది. వైఎస్ జగన్‌ను ఆదరించాలని ప్రజలందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. మెజారిటీ ఎంపీ స్థానాలు మనం గెలుచుకుంటే.. హోదాను సాధించడం అసాధ్యం కానేకాదు' అని వైఎస్ఆర్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు.

**కుంభకర్ణుడు ఆరునెలలే.. కానీ చంద్రబాబు..**

ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

'కుంభకర్ణుడు ఆరునెలలు మాత్రమే నిద్రపోతాడు. కానీ చంద్రబాబు గత నాలుగేళ్లుగా నిద్రపోతూనే ఉన్నారు. నాలుగేళ్లలో లోకేశ్‌కు రాష్ట్రంలో తప్ప ఎవరికీ ఉద్యోగం రాలేదు. హోదా వస్తే లక్షలాది మంది యువకులకు ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికైనా చంద్రబాబు నిద్రమత్తు నుంచి బయటకు రావాలి'అని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయి. వేలకోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయి. హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. హోదా కోసం వైఎస్ జగన్ పోరాడుతుంటే.. చంద్రబాబు ఎమ్మెల్యేలు కొనే పనిలో ఉన్నారు. ప్రభుత్వ నిధుల్లో వాటాలను సమానంగా పంచుకోవాలని చంద్రబాబే చెప్పారని మంత్రులు అంటున్నారు' అని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావు అన్నారు.

**టీడీపీ ఎంపీలు కూడా రాజీనామా చేయాలి**

ఎంపీ వరప్రసాద్

రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేకహోదా కోసం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత నాలుగేళ్లుగా రాజీలేని పోరాటం చేస్తున్నారని ఎంపీ వరప్రసాద్ అన్నారు. చంద్రబాబు మాత్రం కేసుల భయంతో ప్రత్యేకహోదా విషయంలో రాజీపడుతున్నారని, నాలుగేళ్లలో ఏనాడు హోదా గురించి మాట్లడలేదని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే పోలవరం ప్రాజెక్టు ఆలస్యం కావడానికి చంద్రబాబే కారణం అని మండిపడ్డారు. కమీషన్లకోసం పోలవరం పనులను దక్కించుకున్నారని విమర్శించారు. ఏప్రిల్ 5లోపు ప్రత్యేకహోదాపై కేంద్రం దిగిరాకుంటే 6న ఎంపీలంతా రాజీనామా చేసి తీరుతామన్నారు. తమకు పదవులు ముఖ్యం కాదని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. తెలుగుదేశం ఏంపీలు కూడా తమతో కలిసి పోరాడితే కేంద్రం దిగొస్తుందన్నారు. తమతో కలిసి టీడీపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**దేశంలోనే అవినీతిపరుడు చంద్రబాబు**

వైకాపా మైనారిటీ నేత రెహ్మాన్

'దేశంలోనే అత్యంత అవినీతిపరుడు చంద్రబాబు. అందుకే ఏపీ ప్రయోనాలను ఆయన తాకట్టు పెట్టారు. ప్రత్యేక హోదా ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీకి పట్టిన గతే బీజేపీకి పడుతుంది. చంద్రబాబు సర్కారుకు రోజులు దగ్గరపడ్డాయి' అని వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ నేత రెహ్మాన్ మండిపడ్డారు.

**ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు లొంగిపోయారు**

వైకాపా ఎమ్మెల్యే ఐజయ్య

'ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబు కేంద్రానికి లొంగిపోయారు. కేంద్రానికి లొంగకపోతే జైలుకు వెళాల్సి వస్తుందని ఆయన భయపడుతున్నారు. అందుకే ఊసరవెల్లిలా మాట్లాడుతున్నారు. ఏపీ ప్రజల హక్కులను తాకట్టు పెట్టే అధికారం చంద్రబాబుకు లేదు. హోదా వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజల ఆకాంక్షను కేంద్రానికి చెప్పేందుకు ఢిల్లీకి వచ్చాం' అని వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే ఐజయ్య అన్నారు. 'ప్రత్యేక హోదా కోసం మొదటినుంచి పోరాడుతున్నది వైఎస్ జగనే. ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానంటే చంద్రబాబు ఏం మాట్లాడలేదు. చిత్తశుద్ధి ఉంటే హోదా కోసం టీడీపీ ఎంపీలు కూడా రాజీనామా చేయాలి' అని వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు.

**ప్రతి ఒక్కరినీ చైతన్యవంతుల్ని చేసింది వైఎస్ జగనే:**

వైకాపా సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి

ప్రత్యేక హోదా గురించి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఒక్కరినీ చైతన్యవంతులను చేసింది వైఎస్ జగన్ ఒక్కరేనని వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలోని సంసద్‌మార్గ్‌లో వైఎస్ఆర్‌సీపీ చేపట్టిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ.. తిరుమల వెంకన్న సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని మాట ఇచ్చి.. ఇప్పుడు మాట తప్పుతున్నారని గుర్తుచేశారు. ప్రజల సంక్షేమంపై వైఎస్ఆర్‌సీపీ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. కుట్రలు, కుతంత్రాలతో మాయ చేసే స్వభావం చంద్రబాబుదన్నారు. ప్రజలకు అన్యాయం జరిగిన ప్రతిసారి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వ్యక్తి వైఎస్ జగన్ అని తెలిపారు. చంద్రబాబులా మోకరిల్లడం వైఎస్ జగన్‌కు చేతకాదని, ప్రజల సంక్షేమం కోసం ఢిల్లీ నడివీధుల్లో ఆందోళనలు చేపడుతున్నామని చెప్పారు. విభజన హామీలపై తమ ఎంపీలు పోరాడుతూనే ఉంటారని చెప్పారు.

**ప్రత్యేక హోదా బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ జగన్**

ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్

ప్రత్యేక హోదా బ్రాండ్ అంబాసిండర్ వైఎస్ జగన్ అని వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. నాలుగేళ్లుగా హోదా కోసం పోరాడుతున్న ఒకే ఒక్క నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. ప్రత్యేక హోదా కోసం వైఎస్ఆర్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా యువభేరీలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. స్వలాభం కోసమే చంద్రబాబు ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని మండిపడ్డారు.

**చంద్రబాబు నమ్మించి మోసం చేశారు**

వైకాపా ఎమ్మెల్యే పుష్పవాణి

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీ ప్రజలను నమ్మించి మోసం చేశారని వైకాపా ఎమ్మెల్యే పుష్పవాణి మండిపడ్డారు. నాలుగేళ్లుగా ప్రజలకు ఇచ్చిన ఒ ఒక్క హామీని కూడా చంద్రబాబు నెరవేర్చలేదని విమర్శించారు. ప్రత్యేక హోదా సంజీవనీ కాదని చంద్రబాబు చెప్పుకొచ్చారని అన్నారు. ప్రత్యేక హోదా కోసం వైఎస్ జగన్ కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసానికి సైతం సిద్ధమయ్యారని, వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు రాజీనామాకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టీడీపీ ఎంపీలు మాత్రం రాజీనామా చేసేందుకు వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు.

**బాబును జైల్లో పెట్టాలి : ఎమ్మెల్యే సురేష్**

గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహోదాపై ఉద్యమిస్తే జైల్లో పెడతామని చంద్రబాబు



ప్రత్యేక హోదా కోరుతూ ధర్నాలో పాల్గొన్న విశాఖ నగర వైకాపా అధ్యక్షుడు డాక్టర్ మళ్లా విజయప్రసాద్, రూరల్ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్.






బెదిరించారని, కానీ ఇప్పుడు మాట మార్చిన చంద్రబాబును ఏంచేయాలని వైస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ ప్రశ్నించారు. ఓటుకు కోట్లు కేసులో దర్యాప్తు చేయకుండా ఉండేందుకు, ఆంధ్రప్రదేశ్‌కు సంజీవని లాంటి ప్రత్యేకహోదాను కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలే వైఎస్ఆర్‌సీపీకి ముఖ్యమని అందుకోసం రాజీనామాలకు వెనుకాడబోమని సురేష్ స్పష్టం చేశారు. పార్లమెంట్ సాక్షిగా గత నాలుగేళ్లుగా ప్రత్యేకహోదా కోసం తమ పార్టీ ఎంపీలు పోరాటం చేస్తున్నారని, ఇకపై కూడా తమ పోరాటాన్ని కొనసాగిస్తారని వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం నుంచి స్పందన రాకపోతే ఎంపీలు రాజీనామా చేస్తారని పేర్కొన్నారు. ప్రత్యేకహోదా కోసం తాము కూడా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

**ఎన్నికలు రావడంతో బాబు మాట మార్చారు: ఎమ్మెల్యే రాజన్న దొర**

ఎన్నికలు దగ్గర పడుతుండటంతో చంద్రబాబు ప్రత్యేక హోదా కావాలంటూ మాట మార్చారని సాలూరు ఎమ్మెల్యే రాజన్న దొర మండిపడ్డారు. గతంలో తమ ప్రయోజనాల కోసం చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరించారని, కానీ ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టడానికి ప్రత్యేకహోదా ఇవ్వాల్సిందేనంటూ మాటమార్చారని విమర్శించారు. హోదాపై వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని, టీడీపీ ఎంపీలు మాత్రం నాటకాలు ఆడుతున్నారని, రాజీనామాలకు వెనుకాడుతున్నారంటూ మండిపడ్డారు.

**రాష్ట్రానికి బాబు వెన్నుపోటు పొడిచారు**

ఎమ్మెల్యే అంజాద్ బాషా

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే అంజాద్ బాషా స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు రాష్ట్రాన్ని వెన్నుపోటు పొడిచారని, అలాంటి వారికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని అన్నారు. ప్రత్యేకహోదా కోసం ప్రతిపక్ష పార్టీ చేస్తున్న పోరాటానికి అధికార పార్టీ నేతలు మద్దతు ఇవ్వాలని కోరారు. కలిసికట్టుగా పోరాడితే కేంద్రం కచ్చితంగా దిగొస్తుందన్నారు.

### పేపర్ లీకేజ్‌పై సీబీఐ దర్యాప్తునకు

# కేంద్రం ఆదేశాలు



దిల్లీ: స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) సీజీఎల్ పేపర్ లీకేజ్ విషయంపై సీబీఐతో దర్యాప్తు చేయించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఆందోళన చేస్తున్న ఎస్-ఎస్‌సీ అభ్యర్థుల డిమాండ్లన్నింటినీ అంగీకరిస్తున్నామని, పేపర్ లీకేజ్ విషయంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేస్తామని కేంద్రహోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ప్రకటించారు. అభ్యర్థులు వెంటనే తమ ఆందోళనను విరమించాల్సిందిగా ఆయన కోరారు.

గతనెల 17 నుంచి 22 వరకు ఎస్ఎస్‌సీ సీజీఎల్(టైర్-2) పరీక్ష నిర్వహించారు. కానీ 21వ తేదీన జరగాల్సిన పరీక్షను మార్చి 9కి వాయిదా వేశారు. పేపర్ లీక్ అయినట్లు వార్తలు రావడంతో అధికారులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అభ్యర్థులు దిల్లీలో గత వారం రోజులుగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వానికి, ఎస్ఎస్-సీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కష్టపడి పరీక్షలకు సిద్ధపడితే మధ్యలో ఇటువంటి అవాంతరాలు ఎదురవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజ్ విషయంపై సీబీఐ దర్యాప్తునకు అంగీకరిస్తున్నట్లు ఆదివారం ఎస్ఎస్‌సీ ఛైర్మన్ కూడా తెలిపిన విషయం తెలిసిందే.

## డేవిడ్ వార్నర్-డీకాక్ మధ్య వాగ్వాదం

డర్బన్: ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుతో మ్యాచ్‌లు అంటే అభిమానులకు వెంటనే గుర్తుకొచ్చేది స్లెడ్జింగ్.

మైదానంలో బ్యాట్స్‌మెన్ ఏకాగ్రతను మరల్చడానికి మాటల యుద్ధానికి దిగుతారు. అలాగే మైదానం వెలుపల ప్రత్యర్థి జట్టుపై కాస్త దూకుడు ప్రదర్శించాలని చూస్తారు. డర్బన్ వేదికగా ప్రస్తుతం తొలి టెస్టు జరుగుతోంది.

### మోదీ మెడలు వంచుతాం..

# హోదా, జోన్ సాధిస్తాం




విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం అనైతికంగా రాష్ట్ర విభజన చేయడమే కాకుండా, విభజనానంతరం రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక హెూదా ఇస్తామని హామీలు గుప్పించి ఇప్పుడు మోసం చేయడం తగదని అన్నారు. ప్రత్యేక హెూదాతో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని అందుకు తగిన నిధులు కూడా ఇస్తామని బుజ్జగింపు కబుర్లు చెప్పి హెూదా కోసం అడుగుతుంటే కుదరదు అనడం అన్యాయమని గణేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు రైలు బొమ్మతో వినూత్న నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంతో పోరాడి మోడీ మెడలు వంచైనా ఆంధ్రాకు ప్రత్యేక హెూదా, మరియు విభజన హామీలలో భాగంగా ఇచ్చిన విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్ కూడా సాధించి తీరుతామని అన్నారు. సోమవారం ఢిల్లీలో తెలుగుదేశం ఎంపీలు గళమెత్తి పోరాడుతుండటానికి సంఘీభావంగా విశాఖ సిటీలో టీడీపీ నేతలంతా కలిసి బొమ్మ రైలుతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద నుండి సరస్వతీ పార్కు వరకు కొనసాగింది. ప్రత్యేక హెూదాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీకి అనేక సార్లు వెళ్లి ప్రధాని మోదీతో మాట్లాడినా ఫలితం నిష్ప్రయోజనంగా కనబడుతోందన్నారు. బిజెపికి కనువిప్పు కలిగేందుకే ఈ ధర్నాను చేపడుతున్నామని అన్నారు. హామీలు అమలు సాధనలో మోసం చేస్తే కాంగ్రెస్‌కు పట్టిన గతే పడుతుందని, మున్ముందు టీడీపీ నేతలు మరింత విజృంభించి మోదీకి గట్టి షాకు ఇచ్చేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నాయుడు, ఈతలపాక సుజాత, కేదారి లక్ష్మి, డాక్టర్ విల్లూరి చక్రవర్తి, దువ్వారపు రామారావు, బుచ్చా రామురెడ్డి, గోడి నరసింహాచార్యులు, చిన రెహమాన్, బంటుపల్లి సూర్యనారాయణ, పొడుగు కుమార్, కె. సింహాచలం, అల్లూరి సత్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర రావు, బాపూ ఆనంద్, బి. జగదీష్, తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నపురెడ్డి వాణి, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మీ కోసంలో వినతుల వెల్లువ



పార్వతీపురం : జిల్లాలోని పార్వతీపురం డివిజన్ కేంద్రంలో సమీకృత అభివృద్ధి సంస్థలో సోమవారం జిల్లా కలక్టర్ వివేక్ యాదవ్ నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 150 మంది అర్జీదారులు వివిధ అంశాలపై వినతులను సమర్పించారు. ముఖ్యంగా భూసమస్యలు, తాగునీరు, రహదారుల నిర్మాణం, ఇళ్ళ మంజూరు తదితర అంశాలపై అర్జీలు వాచ్చయి. పార్వతీపురం బాలగుడబ గ్రామస్థుడు అలాగే బెలగాం గ్రామస్తుడు తమ భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పాచిపెంట పి.కోనవలసకు చెందిన అర్జీదారులు గంగన్న దొరవలస గ్రామస్థులతో వచ్చి వారి గ్రామంలోఉన్న క్వారీ వలన అనేక మంది ఇబ్బంది పడుతున్నారని నిత్యం భయభ్రాంతులతో ఉన్నామని వెంటనే వారి లీజు రద్దు చేయాలని కోరారు. బొబ్బిలి బూసాయవలస గ్రామస్తుడు తన భూమిని తోటపల్లి ప్రాజక్ట్ కాలువ కోం తీసుకున్నారని ఇంకా భూసేకరణ పరిహారంచెల్లించలేదని ఫిర్యాదు చేశాడు.

జి.ఎం.వలసగ్రామస్థుడు కొండచిలకాం- బల్లేరుగుడ మధ్య సి.సి.రోడ్ నిర్మాంచాలని కలకటర్‌కు వినతి ఇచ్చాడు. జి.ఎం.వలస గ్రామస్థుడు తన కుమారుడు సాయికుమార్(3)కి చెవుడు, మూగ ఉందని వెంటనే వైద్యసదుపాయం కల్పించవలసిందిగా వేడుకున్నాడు. పార్వతీపురం కేంద్రంలో ఒకకుటుంబం తమకు ఇద్దరు ఆడపిల్లని బాలిక సంరక్షణ పథకంలో బాండ్లు మంజూరు చేయవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పి.ఓ డాక్టర్.లక్ష్మీశ, డిఆర్ఓ రాజ్‌కుమార్, ఆర్డీఓ సుదర్శనదొర, డిఆర్‌డిఎ పిడి. సుబ్బారావు. జెడ్పీ సిఇఓ టి.వేంకటేశ్వరరావు,ఐటిడిఎ ఎపిఓ ప్రభాకర్, గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులునారాయణుడు తదితరులు పాల్గొన్నారు

### ఏపీకి చెందిన తెలంగాణ ఉద్యోగుల

# సమస్యలు పరిష్కరించాలి

**మంత్రి గంటాకు వినతిపత్రం సమర్పిస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే కలమట**



అమరావతి : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 421 మంది ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ రాష్ట్ర ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి మంత్రి గంటా శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు.

అమరావతిలో మొదటి రోజు బడ్జెట్ సమావేశం అనంతరం సెక్రటేరియట్‌లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావును కలసిన వారిలో పాతపట్నం శాసన సభ్యుడు కలమట వెంకటరమణ మూర్తి మరియు గజపతినగరం శాసన సభ్యుడు కొండపల్లి అప్పల నాయుడు, వినతిపత్రం అందుకున్న మంత్రి గంటా మాట్లాడుతు రెండు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో త్వరలో చర్చించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


కోట్ చేయండి
పాన్‌ను



"ఇపుడు నేను కూడా
పాఠశాలకు వెళ్తున్నాను..."

పన్ను చెల్లింపుదారులారా ధన్యవాదములు.. మీ ఆదాయపన్ను పాఠశాల భవనాల నిర్మాణము మరియు అక్షరాస్యతను పెంపుదలను సాధ్యం చేస్తుంది.

ఆ.సం. 2017-18 కొరకు 4వ విడత అడ్వాన్స్ పన్నులో 100% చెల్లింపులను **15 మార్చి, 2018** లోగా చెల్లించగలరు అడ్వాన్సు ట్యాక్సు చెల్లించాల్సిన పన్ను చెల్లింపుదార్లు

అడ్వాన్సు ట్యాక్సు చెల్లించాల్సిన పన్ను చెల్లింపుదార్లు
- జీతము పొందు ఉద్యోగి సహా పన్ను చెల్లింపుదారుడైనా ఆర్థిక సంవత్సరానికి మూలము వద్ద రూ. 10,000/- లేదా అంతకంటే ఎక్కువ తగ్గించబడిన పన్ను తీసివేత/సేకరణకు వర్తించు వారు
- సెక్షను 44ఎడిలో పేర్కొనబడిన అర్హత గల వ్యాపారము చేయు పన్ను చెల్లింపుదారులు సదరు ఆర్థిక సంవత్సరపు మార్చి 15వ తేదీలోగా మొత్తము అడ్వాన్సు ట్యాక్సు చెల్లించవలెను.

వ్యాపారము/వృత్తి నుంచి ఆదాయము లేని ఇంటి వద్ద ఉండు వయోజనులు(60 సంవత్సరాలు లేదా ఆపై వయసు బడినవారు పన్ను చెల్లించుటకు అర్హులు కాదు.)

చెల్లింపు విధానము
- ఆదాయపు పన్ను చట్టపు 44ఎబి సెక్షను క్రింద ఆడిట్ చేయాల్సియున్న ఖాతాలు కల్గిన పన్ను చెల్లింపుదార్లు మరియు అన్ని కార్పొరేటర్లకు ఇ-చెల్లింపు తప్పనిసరి.
- ఇది సరియైన క్రెడిట్‌కు భరోసా ఇస్తుంది కావున ఇ-చెల్లింపు ఇతర పన్ను చెల్లింపుదార్లకు కూడా సౌకర్యవంతం.

మీ పన్నును నిజాయితీగా చెల్లించండి.
మీ దేశానికి మీరు ఋణపడి ఉన్నారు.

davp 15401/13/0109/1718

డౌన్‌లోడ్ చేయండి: "అయకార్ సెటు" ట్యాక్సు చెల్లింపుదార్ల సేవలు మాడ్యూల్ & మొబైల్ దరఖాస్తులు

దర్శించండి: www.incometaxindia.gov.in www.cleanmoney.gov.in

@IncomeTaxIndia

ఇన్‌కాం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్
సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరక్ట్ ట్యాక్స్


VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com